ప్రజాశక్తి

ఆదివారం 4 జూన్ 2023

8 పేజీలు

విశాఖపట్నం

అనకాపల్లి

విశాఖలో విషాద ఛాయలు

- కోరమాండల్ రైలు ప్రమాద బాధితుల్లో ఇక్కడివారే అధికం
- మృతుల్లో జిల్లా వాసులు ఉండే అవకాశం
- ప్రయాణికుల సంఖ్యపై తీవ్ర గందరగోళం
- జిల్లా యంత్రాగం, రైల్వే అధికారుల మధ్య సమన్వయలోపం
- రైళ్ల రద్దుతో విశాఖ రైల్వే స్టేషన్‌లో ప్రయాణికుల అవస్థలు
- సరిగా పనిచేయని హెల్ప్‌లైన్ నెంబర్లు

ప్రజాశక్తి - ఎంవిపి.కాలనీ

శుక్రవారం సాయంత్రం బాలాసోర్ వద్ద ప్రమాదానికి గురైన హౌరా - చెన్నయ్ కోరమాండల్ ఎక్స్‌ప్రెస్‌లో ఉమ్మడి విశాఖ జిల్లా వాసులు అధికంగా ఉండటంతో అంతటా విషాదఛాయలు అములుకున్నాయి. అధికారులు జిల్లా వాసులెవ్వరూ మృతిచెందలేదని చెబుతున్నా.. ప్రమాద తీవ్రతను బట్టి విశాఖ వాసులు అధికంగానే ఉండే అవకాశముంది.

మరోవైపు కోరమాండల్ ఎక్స్‌ప్రెస్‌లో పయాణిస్తున్న విశాఖకు చెందిన ప్రయాణికుల సంఖ్యపై తీవ్ర ఉత్కంఠ నెలకొంది. ఈ రైల్లో విశాఖకు చెందిన ప్రయాణికులు అన్ని కోచ్‌ల్లో కలుపుకుని 110 మంది ప్రయాణిస్తున్నారని రైల్వే శాఖ అధికారులు తెలియజేయగా.. విశాఖపట్నం కలెక్టరేట్‌లో రాష్ట్ర మంత్రి బొత్స సత్యనారాయణ ఇచ్చిన గణాంకాలు దానికి భిన్నంగా ఉన్నాయి. జిల్లా అధికార యంత్రాంగం చెబుతున్న దాన్నిబట్టి చూస్తే 309 మంది ప్రయాణికులు విశాఖకు చెందినవారు ఉన్నట్టు తెలుస్తోంది. అందులో 165 మంది క్షేమంగా ఉన్నారని, 11 మందికి స్వల్ప గాయాలయ్యాయని, 76 మంది అందుబాటులో లేరని ప్రభుత్వాధికారులు చెబుతున్నారు. ప్రమాద నేపథ్యంలో రైల్వే స్టేషన్‌లో ఏర్పాటు చేసిన హెల్ప్‌లైన్ సెంటర్ వద్ద సరైన సమాచారం ఎవరికీ అందలేదు. రైల్వే శాఖ అడుగడుగునా గోప్యత పాటిస్తూ వచ్చింది. సుమారు 2500 మంది ప్రయాణికులు ఉన్న కోరమాండల్ రైలులో విశాఖపట్నానికి ఎంత మంది రిజర్వేషన్ చేసుకున్నారన్న వివరాలు మిగతా 2లో..

విశాఖకు చేరుకున్న క్షతగాత్రులు

సెవెన్ హిల్స్‌లో ఇద్దరికి చికిత్స

ప్రజాశక్తి - కలెక్టరేట్ : ఒడిశాలోని బాలాసోర్‌లో జరిగిన రైలు ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన విశాఖ నగరానికి చెందిన ఇద్దరు శనివారం సాయంత్రం స్థానిక సెవెన్ హిల్స్ ఆసుపత్రిలో వైద్య సేవల కోసం చేరారు. ఈ విషయాన్ని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ పి.వాసుదేవరావు తెలిపారు. ఆసుపత్రిలో చేరిన వారిలో బి 5 కోచ్ సీటు నెంబర్ 27లోగల ప్రయాణికుడు లోకేష్ వెన్నెముకకు గాయమైంది. అదే కోచ్‌లో సీటు నెంబర్ 29కి చెందిన ప్రయాణికురాలు మణి తలకు దెబ్బతగిలింది. వీరిద్దరూ భువనేశ్వర్ నుంచి విశాఖకు ప్రయాణిస్తూ ప్రమాదంలో గాయపడ్డారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు వీరిద్దరినీ మెరుగైన చికిత్స కోసం సెవెన్‌హిల్స్ ఆసుపత్రికి తరలించారు.

కలెక్టరేట్‌లో విచారణ కేంద్రం

ప్రజాశక్తి - కలెక్టరేట్ : ఒడిశా రైలు ప్రమాద ఘటన దృష్ట్యా సిఎంఒ కార్యాలయం ఆదేశాల మేరకు విశాఖపట్నం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో విచారణ కేంద్రం ఏర్పాటు చేశారు. 0891-2590100, 0891-2590102, 9154405292 నెంబర్లకు ఫోన్ చేసి వివరాలు తెలుసుకోవచ్చని కలెక్టర్ మల్లికార్జున తెలిపారు.

భద్రతలో విశాఖ పోర్టుకు అవార్డు

▶ వార్త 2లో..

నేడు పర్సా సత్యనారాయణ శత జయంతి సభ

▶ వార్త 8లో..

మట్టి, గ్రావెల్ తవ్వకాలపై అదుపు ఏదీ?

▶ వార్త 8లో..

కేసు వివరాలు వెల్లడిస్తున్న సిపి త్రివిక్రమ వర్మ

ఆన్‌లైన్ బెట్టింగ్ ముఠా గుట్టురట్టు

ప్రజాశక్తి - ఎంవిపి.కాలనీ : విశాఖలో 'మహదేవ్ బుక్' పేరుతో ఆన్‌లైన్ బెట్టింగ్ నిర్వహిస్తున్న ముఠాను పోలీసులు అరెస్ట్ చేశారు. శనివారం మధ్యాహ్నం నగర పోలీస్ కమిషనర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆ కేసు వివరాలను సిపి సిఎం త్రివిక్రమ వర్మ మీడియాకు వెల్లడించారు. ఆయన కథనం మేరకు పిఎం.పాలెం పోలీస్ స్టేషన్ పరిధి మధురవాడ లాస్ట్ బస్‌స్టాప్ దగ్గరలో అజిత్ కుమార్ అనే వ్యక్తి రెండు నెలల క్రితం ఆన్లైన్ గ్రోసరీ బిజినెస్ పేరిట మూడు అంతస్తుల ఎస్సార్ గెస్ట్ హౌస్‌ను అద్దెకు తీసుకున్నాడు. అక్కడ సుమారు 20 మంది ఉంటూ ఆన్‌లైన్ బెట్టింగ్ నిర్వహిస్తున్నారు. అందిన సమాచారం మిగతా 2లో..

అదనపు ఆదాయం.. రూ.67.28 కోట్లు

- ఉమ్మడి విశాఖపై భూ మార్కెట్ విలువ పెంపు ప్రభావం
- సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలకు హెచ్చుకానున్న ఆదాయం
- పాడేరులో ప్రారంభం కానున్న రిజిస్ట్రేషన్ సేవలు

ప్రజాశక్తి - అనకాపల్లి ప్రతినిధి

ఉమ్మడి విశాఖపట్నం జిల్లాలో భూముల మార్కెట్ విలువ పెంచడంతో ప్రభుత్వానికి గత ఆర్థిక సంవత్సరం కంటే ఈ ఏడాది అదనంగా రూ.67.28 కోట్లు ఆదాయం వస్తుందని అధికారులు అంచనా వేశారు. స్పెషల్ రివిజన్ పేరుతో సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల పరిధిలో 20 నుంచి 25 శాతం వరకు విలువను సర్కారు పెంచింది. ఎక్కువ రిజిస్ట్రేషన్లు జరుగుతున్న ప్రాంతం, మార్కెట్ విలువకు, బయట ధరలకు మధ్యవున్న వ్యత్యాసాలు, రియల్ ఎస్టేట్ కార్యకలాపాలు, అభివృద్ధి జరుగుతున్న ప్రాంతాలను పరిగణనలోకి తీసుకొని ఈ మార్కెట్ విలువను పెంచింది. మూడేళ్ల మార్కెట్ విలువను, ప్రస్తుత ప్రయివేటు మార్కెట్‌ను ప్రాతిపదికగా తీసుకొని విలువను ప్రభుత్వం ఇలా పెంచుతూ నిర్ణయించింది. దీంతో ఉమ్మడి విశాఖ జిల్లాలోని 19 సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల నుంచి గతేడాది కంటే ఈ ఏడాది రూ.67.28 కోట్ల వరకు అదనంగా ప్రభుత్వానికి ఆదాయం సమకూరనుంది.

త్వరలో పాడేరు డివిజన్‌లోని 11 మండలాలకు రిజిస్ట్రేషన్ల సేవలు అందించడానికి అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. షెడ్యూల్ ప్రాంతంలోని నియమ నిబంధనలను దృష్టిలో ఉంచుకొని రిజిస్ట్రేషన్ సేవలందించేందుకుగాను పాడేరులో సబ్ రిజిస్ట్రార్ కార్యాలయ బ్రాంచ్‌ను ఏర్పాటు చేసేందుకు ప్రభుత్వం నుంచి ఇప్పటికే అనుమతి లభించింది. అనంతగిరి మండలంలోని నాన్ షెడ్యూల్ ప్రాంత పంచాయతీలు, 11 మండలాల్లోని షెడ్యూల్ ప్రాంత రిజిస్రేషన్లు మిగతా 2లో..

వ్యత్యాసాల ఆధారంగా సవరించాం

ప్రయివేటు మార్కెట్, ప్రభుత్వ మార్కెట్ విలువ వ్యత్యాసాలను పరిగణనలోకి తీసుకొని విలువను సవరించాం. రిజిస్ట్రార్ కార్యాలయాల పరిధిలో క్రయవిక్రయాలు ఎక్కువుగా జరిగే 20 నుంచి 25 శాతం ప్రాంతంలో మార్కెట్ విలువ పెరిగింది. పాడేరులో రిజిస్ట్రేషన్ సేవలు త్వరలో అందుబాటులోకి రానున్నాయి.

జి.బాలకృష్ణ,
డిఐజి, స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్లు శాఖ

మొదటి పేజీ తరువాయి..

విశాఖలో విషాద ఛాయలు

తప్ప మరే ఇతర వివరాలూ రైల్వే శాఖ వద్ద లేకపోవడం తీవ్ర విమర్శలకు దారితీసింది. అంతేకాకుండా ప్రమాదంలో స్వల్ప గాయాలతో బయటపడిన 245 మందితో బయలుదేరిన ప్రత్యేక రైలు ఎప్పుడు విశాఖ చేరుకుంటుందన్న దానిపై రైల్వే అధికారులకూ, జిల్లా అధికార యంత్రాంగానికీ సమన్వయం లోపించింది. రైల్వే శాఖ అధికారులు ట్రైన్ శనివారం సాయంత్రం 5:30 గంటలు వస్తుందని చెప్పగా కలెక్టరేట్ యంత్రాంగం రాత్రి 7:30కి వస్తుందని పేర్కొంది. వాస్తవానికి ప్రత్యేక రైలు సాయంత్రం 4 గంటలకు విశాఖ చేరుకొని అక్కడి నుంచి విజయవాడ వెళ్లిపోయింది. రైల్వే అధికారులు 45 మంది విశాఖ ప్రయాణికులు ప్రత్యేక రైలులో ప్రయాణిస్తున్నారని తెలపగా కేవలం 10 మంది మాత్రమే ట్రైన్ నుంచి దిగారు. వారిని ప్రధాన మార్గం నుంచి కాకుండా పక్క మార్గం నుంచి రైల్వే అధికారులు తరలించడంతో అధికారుల చర్యలపై ప్రజల్లో తీవ్ర అనుమానాలు వ్యక్తమయ్యాయి. రైల్వే అధికారులు స్వల్ప గాయాలు అయినవారిని మాత్రమే ప్రత్యేక రైలు ద్వారా తరలించామని, వారందరూ క్షేమంగా ఇంటికి చేరుకున్నారని ప్రకటించగా, బి 5 కోచ్‌లో సీట్ నెంబర్లు 27, 29లో ప్రయాణించిన ఇద్దరు ప్రయాణికులను విశాఖపట్నంలో సెవెన్ హిల్స్ హాస్పిటల్‌కు తరలించి చికిత్స అందిస్తున్నట్టు మంత్రి బొత్స తెలిపారు. ఇలా రైల్వే, ప్రభుత్వ అధికారులు, నాయకుల తీరు పరస్పరం భిన్నంగా ఉంది.

తీవ్ర అసహనం

శనివారం విశాఖ మీదుగా వెళ్లాల్సిన సుమారు 60 ట్రైన్లను రద్దు చేయడంతో ఈ ట్రైన్లలో రిజర్వేషన్ చేసుకుని ప్రయాణించాల్సిన వారు ఇబ్బందులుపడ్డారు. ఏ ట్రైన్లు రద్దు అయ్యాయో, ఏ ట్రైన్లు నడుస్తున్నాయో వివరాలు తెలిపే నాథుడే కరువయ్యాడు. పలు రైళ్లు నడుస్తున్నట్టు ఆన్‌లైన్‌లో చూపించినప్పటికీ ఆ రైళ్లు రద్దు అయ్యాయని అధికారులు చెబుతుండటంతో కొందరికి కోపం చిర్రెత్తుకొచ్చింది. సరైన సమాచారం ఇవ్వాలంటూ పలువురు నిలదీశారు.

మృతుల్లో విశాఖ వాసులు ఉండే అవకాశం

ఈ రైలు ప్రమాదంలో విశాఖపట్నం వాసులు ఉండే అవకాశం ఉందని పలువురు అభిప్రాయపడుతున్నారు. రైలు ప్రమాదానికి గురయ్యే సమయానికి విశాఖపట్నంలో దిగాల్సిన 110 మంది రిజర్వేషన్ చేయించుకుని ఉన్నారు. వారిలో ఎంతమంది క్షేమంగా ఉన్నారనే సమాచారం ఇటు రైల్వే అధికారులవద్దగానీ, అటు ప్రభుత్వ యంత్రాంగం వద్దగానీ లేదు. పైపెచ్చు విశాఖకు చెందిన 76 మంది ఫోన్లు స్విచాఫ్ వస్తున్నట్టు సమాచారం. దీంతో వారి కుటుంబ సభ్యుల్లో తీవ్ర ఆందోళన నెలకొంది.

రైలు ప్రమాద మృతులకు నివాళి

విశాఖ కలెక్టరేట్ : రైలు ప్రమాదానికి గురై మృతి చెందిన వారి కుటుంబాలకు ఒక్కొక్కరికీ రూ.50 లక్షల చొప్పున నష్టపరిహారం చెల్లించాలని, గాయపడిన వారికి రూ.25 లక్షలు చొప్పున ఇవ్వాలని విశాఖ పౌర, ప్రజా సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. ప్రమాదంలో మృతి చెందిన వారికి నివాళ్లర్పిస్తూ శనివారం సాయంత్రం జివిఎంసి గాంధీ విగ్రహం వద్ద వారు కొవ్వొత్తుల ప్రదర్శన చేపట్టారు. ప్రమాదానికి బాధ్యత వహిస్తూ రైల్వే శాఖ మంత్రి వెంటనే రాజీనామా చేయాలని నేతలు డిమాండ్ చేశారు. కార్యక్రమంలో పౌర ప్రజాసంఘాల సమన్వయకర్త పి.చంద్రశేఖర్, ఐఎఫ్‌టియు జాతీయ కౌన్సిల్ సభ్యులు ఎం.వెంకటేశ్వర్లు, మహిళా చేతన కార్యదర్శి కత్తి పద్మ, మురికివాడల నివాసుల సంక్షేమ సంఘం అధ్యక్షుడు కె.రవి, ఫ్యాప్టో మాజీ చైర్మన్ బి.వెంకటపతి రాజు, సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి ఎస్‌కె.రెహమాన్, అరుణోదయ మహిళా సంఘం అధ్యక్షురాలు కె.నిర్మల పాల్గొన్నారు.

విశాఖ రైల్వేస్టేషన్ వద్ద ఎఐవైఎఫ్ ఆధ్వర్యాన కొవ్వొత్తుల ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా సంఘం జిల్లా కన్వీనర్ వై.రాంబాబు మాట్లాడారు. కార్యక్రమంలో ఉల్లం నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

అదనపు ఆదాయం.. రూ.67.28 కోట్లు

పాడేరులో జరగనున్నాయి. గతేడాది విశాఖపట్నం జిల్లా నుంచి రిజిస్ట్రేషన్ల ద్వారా రూ.905.78 కోట్లు, అనకాపల్లి జిల్లా నుంచి రూ.251.64 కోట్లు ఆదాయం వచ్చింది. ఈ ఆర్థిక సంవత్సరంలో విశాఖపట్నం జిల్లాలోని 9 సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల నుంచి రూ.1307.83 కోట్లు, అనకాపల్లి జిల్లాలోని 10 సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల నుంచి రూ.370.57 కోట్ల ఆదాయం రానుంది.

ఆన్‌లైన్ బెట్టింగ్ ముఠా గుట్టురట్టు

మేరకు టాస్క్ ఫోర్స్, సైబర్ క్రైమ్ పోలీసులు దాడి చేసి 19 మందిని అదుపులోకి తీసుకుని విచారించారు. దీంతో ఈ సైబర్ క్రైమ్ బయటపడింది. మహదేవ్ బుక్ ఆన్‌లైన్ గేమింగ్ అనేది ఒక వెబ్ ప్లాట్‌ఫామ్. భారతదేశంలో నిషేధించినప్పటికీ ఇతర దేశాల్లో ఇది చలామణిలో ఉంది. ఈ ప్లాట్‌ఫాం వివిధ బెట్టింగ్ యాప్‌లకు మూలం. విశాఖలో చిక్కిన ముఠాలో ప్రధాన నిందితుడు సౌరబ్ చంద్ర పరారీలో ఉన్నాడు. ఆయన తరచుగా ఒక ప్రాంతం నుంచి మరో ప్రాంతానికి నివాసం మారుస్తూ ఉంటాడు. తక్కువ మొత్తానికి ఎక్కువ లాభం ఆశ చూపించి, తద్వారా నమ్మించి ఎక్కువ మొత్తంలో డబ్బులు పెట్టిన తర్వాత, లాస్ అయినట్టు చూపించి కాజేస్తూ ఉండటం ఇతని గ్యాంగ్‌కు అలవాటు. ఒకవేళ గెలిచినా డబ్బులు అవతలివారికి చేరకుండా అకౌంట్స్ ఐడిలను బ్లాక్ చేస్తారు.

ఈ ముఠా వెనుక ఉన్నటువంటి ప్రధాన నిందితుడు ప్రతిక్ మిశ్రా కోసం కూడా పోలీసులు గాలిస్తున్నట్టు సిపి తెలిపారు. అరెస్ట్ చేసిన వారి నుంచి 53 సెల్‌ఫోన్లు, ఏడు ల్యాప్‌టాప్‌లను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. సుమారు రూ.5 కోట్ల నగదు కలిగిన 14 బ్యాంక్‌లకు చెందినా 71 అకౌంట్లను సీజ్ చేశారు. కేసు దర్యాప్తులో చురుకుగా పని చేసిన టాస్క్‌ఫోర్స్ ఎసిపి త్రినాధరావును, సైబర్ క్రైమ్ సిఐ భవాని ప్రసాద్‌ను, సిబ్బందిని ఈ సందర్భంగా కమిషనర్ అభినందించారు.

మ్యానిఫెస్టోపై ప్రధాన పార్టీల రగడ !

ప్రజాశక్తి - గ్రేటర్ విశాఖ బ్యూరో

ఈ వారమంతా ప్రధాన రాజకీయ పార్టీల్లో సాగిన మ్యానిఫెస్టోల రగడ అంతా ఇంతా కాదు. ఇటీవల తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు ప్రవేశపెట్టిన మ్యానిఫెస్టోపై తెలుగు తమ్ముళు అత్యుత్సాహంతో ఉన్నారు. ఎక్కడికక్కడ ఆయన ఫొటోలకు మహిళలతో పాలాభిషేకాలు చేయించడం చర్చనీయాంశమైంది. బస్సుల్లో తిరిగే మహిళలకు ఉచిత ప్రయాణాలు, సంవత్సరంలో మూడు ఉచిత గ్యాస్ సిలిండర్ల పథకానికి రాష్ట్రంలో మహిళలంతా ఫిదా అయిపోయారని, దీంతో వైసిపి ఈ మ్యానిఫెస్టోను చూసి తీవ్ర స్థాయిలో అసూయపడుతోందంటూ మాజీ మంత్రి, ఉత్తర నియోజకవర్గం ఎంఎల్‌ఎ గంటా శ్రీనివాసరావు ఇటీవల విశాఖలో వెల్లడించడం తెలిసిందే. మ్యానిఫెస్టో అనేది పవిత్ర గ్రంథంలాంటిదని, దీని అమలు కోసం కమిటీని కూడా వేస్తామని ప్రకటించారు. అంతవరకూ బాగానే ఉన్నా 2014లో అధికారం చేపట్టిన టిడిపి 2019 ఎన్నికలకు ముందు తన మ్యానిఫెస్టోను వెబ్‌సైట్ నుంచి తొలగించిన సంగతి రాష్ట్ర ప్రజలెవ్వరూ మరచిపోలేదు. ఒక్కటంటే ఒక్క సరైన పథకాన్నీ అందులో తెలుగుదేశం పార్టీ అమలు చేయలేకపోయిందన్న విమర్శలను తట్టుకోలేక ఆ పార్టీ అధిష్టానం ఈ పని చేసిందన్నది ప్రత్యేకించి చెప్పాల్సిన పనిలేదు.

మ్యానిఫెస్టో అంటే ప్రజలకు తాయిలాలా?

ప్రధాన రాజకీయ పార్టీల్లో

'మ్యానిఫెస్టో' అంటే ప్రజల జీవన ప్రమాణాలను పెంచే వ్యవసాయ భూమి, ఇల్లు, ఇళ్ల పట్టాలు, కుటుంబ సంక్షేమం, ఉపాధి వంటి అంశాలన్నది తెలుసా ? తెలియదా ? లేదంటే వాటి జోలికెళ్లకుండా పైపై మెరుగులతో ప్రజలను మభ్యపెట్టి ఎన్నికల ముందు డబ్బు వెదజల్లి, బుడ్డీలతో బురిడీ కొట్టిస్తే చాలు అనుకుంటున్నారా ? అన్నది ఎప్పటికప్పుడే తేటతెల్లమవుతోంది. ఈ సారి ఎన్నికల్లో ధనం పాత్ర మామూలుగా ఉండదంటూ ఈ ప్రధాన పార్టీల్లో ఎక్కడ చూసినా విశాఖ నగరంలో ఒకటే చర్చ. మ్యానిఫెస్టోను పూర్తిస్థాయిలో మేం అమలు చేశామంటూ వైసిపి నేతలు కూడా గొప్పలకు పోవడం తెలిసిందే. ధరలు మండుతూ పైపైకి ఎగసిపోతున్న పరిస్థితులు గడచిన నాలుగేళ్లలో అందరికీ తెలిసిందే. దీంతో ప్రజల జీవన ప్రమాణాలు దిగజారాయన్నది అధికార వైసిపికి అర్థమైనట్టు లేదు. నిత్యావసర సరుకులను కొనుక్కోలేక రూపాయి కూడా పొదుపు చేయలేని దుస్థితి లక్షల మంది ప్రజానీకానికి ఉందనడంలో ఎలాంటి సందేహమూ లేదు. ప్రజల జీవన సమస్యలను శాశ్వతంగా వదిలించే మ్యానిఫెస్టోల వైపు ప్రధాన రాజకీయ పార్టీలు దృష్టిసారించకపోవడం ఈ ఎన్నికల్లోనూ దర్శనమిస్తోంది. పంపకాలతో రాష్ట్రాన్ని ఆఫ్ఘనిస్తాన్, శ్రీలంక చేసేస్తున్నారంటూ వైసిపిపై నిరంతరం నిప్పులు చెరిగే టిడిపి నేతలు తమ పార్టీ అధినేత 'అతుకుల బొంత పథకాల'కు శ్రీకారం చుడితే పాలాభిషేకాలకు దిగడం విడ్డూరమే.

అవార్డు అందుకుంటున్న పోర్టు అధికారులు

భద్రతలో విశాఖ పోర్టుకు అవార్డు

ప్రజాశక్తి - ఎంవిపి.కాలనీ : 2023 సేఫ్టీ అవార్డులలో విశాఖపట్నం పోర్టు అథారిటీ విన్నర్ అవార్డును కైవసం చేసుకుంది. సేఫ్టీ ఎక్స్‌లెన్స్‌లో అత్యుత్తమ ప్రతిభను కనబరిచినందుకు పోర్టును ఈ అవార్డు వరించింది. ఈ అవార్డుల ప్రధానోత్సవ కార్యక్రమాన్ని గ్రీన్ టెక్ ఫౌండేషన్ సంస్థ న్యూఢిల్లీలో నిర్వహించింది. సంస్థలో పనిచేసే ఉద్యోగులు, కార్మికుల ప్రాణాలను కాపాడటం, సంస్థ పురోగతికి, ప్రమాద ఘటనలను సమర్థవంతంగా నిరోధించడం విషయంలో చేపట్టే చర్యలను పరిశీలించి ఏటా గ్రీన్ టెక్ సంస్థ ఈ అవార్డులను ప్రదానం చేస్తుంది. న్యూఢిల్లీలో జరిగిన కార్యక్రమంలో పోర్టు డిప్యూటీ సిఎంఇ రవికుమార్, సేఫ్టీ అధికారులు గ్రీన్‌టెక్ అవార్డు స్వీకరించారు. పోర్టుకు అవార్డు రావడం పట్ల ఈ ఘనతను సాధించిన సిబ్బందిని పోర్టు చైర్మన్ డాక్టర్ ఎం.అంగముత్తు అభినందించారు.

మిషనరీ భూముల కబ్జా

ప్రజాశక్తి - కలెక్టరేట్ : విశాఖ నగర పరిధిలోని మిషనరీ భూములను కబ్జా చేసింది జగన్ ప్రభుత్వమేనని టిడిపి విశాఖ పార్లమెంట్ క్రిస్టియన్ మైనారిటీ అధ్యక్షులు ఉరుకూటి డేవిడ్ ఆరోపించారు. శనివారం టిడిపి కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ హిల్ క్రిస్ట్ బంగ్లా సిబిఎన్‌సి భూములపై త్యాగరాజు రత్నాకర్ ఎటువంటి హక్కు దారుడూ కాదనన్నారు. కేవలం రిసీవర్‌గా మాత్రమే ఉన్నారన్నారు. ఆ భూమిపై 35 సంవత్సరాలుగా వివాదాలు ఉన్నాయని తెలిపారు.

KANAKADURGA FINANCE LIMITED
(RBI ద్వారా గుర్తింపు పొందినది)
విశాఖపట్నం బ్రాంచి ఆఫీసులు -
NAD కొత్తరోడ్, Opp.భాష్యం స్కూల్ రోడ్డు, గోపాలపట్నం.
-లలిత ప్లాజా, ఫస్ట్‌ఫ్లోర్, బోయ్‌లండన్ షాప్ వెనుక, ద్వారకానగర్.
- బిసి కాలనీ, బాలాజీనగర్, దుర్గమ్మ గుడిదగ్గర, అరిలోవ.
- హెరిటేజ్ సూపర్‌మార్కెట్ ఎదురు, అనకాపల్లి రోడ్డు, నర్సీపట్నం

బంగారు వేలం ప్రకటన

ఈ ప్రకటన ద్వారా ప్రజలకు తెలియజేయునది ఏమనగా ది. 26.06.2023 ఉ॥ 10-00 గం॥లకు మా బ్రాంచి ఆఫీసు నందు 1714.06 గ్రాముల వస్తువులు కుదవపెట్టిన పాత బంగారం నగలు హెడ్డాఫీసు : డోర్ నెం.54-9-23, 100 అడుగుల రోడ్డు, ఆటోనగర్, విజయవాడ-7 నందు వేలం వేయబడుతున్నాయి. వేలం వేయబడుతున్న నగలు వినియోగదారులు సమయం దాటిపోయిన విడిపించుకోకుండా వదిలిపెట్టిన నగలు అప్పులు తీసుకున్న వారందరికీ మా వేలం నోటీసులు రిజిష్టర్ పోస్టుద్వారా పంపించడం జరిగింది. వేలంలో పాల్గొనదలచిన వారు తమ అడ్రస్ ప్రూఫ్ మరియు ఐడి ప్రూఫ్ వెంటే తీసుకొని రావాలి. సెక్యూరిటీ డిపాజిట్ మరియు టోకెన్ ఇవ్వడం అనేది కంపెనీ నిర్ణయంపై ఆధారపడి ఉంటుంది. మరిన్ని వివరాలు మరియు నియమ నిబంధనల కొరకు దయచేసి విజయవాడలో మా హెడ్డాఫీసులో సంప్రదించండి.

ఆథరైజ్డ్ ఆఫీసర్
కనకదుర్గా ఫైనాన్స్ లిమిటెడ్
H.O. : 100 అ॥ రోడ్డు, ఆటోనగర్, విజయవాడ-7.
Cell : 8008812798

IN THE HON'BLE COURT OF THE JUNIOR CIVIL JUDGE AT: KOTHAVALASA
I.A.304/2021 in O.S.27/2016

Between:
Bobbara Sankara Rao ...Petitioner/Plaintiff
And:
Bobbara Ramana & 5 others ...Respondents/Defendants

NOTICE

To,
R-7: Bobbari Suryakantam, W/o. Late Sanyasi Rao, Maseedu Veedhi, Near Haragopal School Railway Colony, Visakhapatnam.
R-8: Bobbari Venkata Rao, S/o. Late Sanyasi Rao, Rest-do-
R-9: Velugula Varalakshmi, W/o. Venkata Rao, Rest-do-
R-10: Nallapusala Bhavani, W/o. Mohan, Rest-do-
R-11: Chavitina Aruna, W/o. Appalakonda, Rest-do-

Please take notice that the above named petitioner/plaintiff has instituted the above petition against you under Order 22 Rule 4 of CPC and the matter stands posted to **28-06-2023** for your appearance. You are hereby required to appear before the Hon'ble Court either in person or through duly instructed Advocate on **28-06-2023** at **10:30 A.M** in the above Court to answer all material questions, failing which the petition will be heard and determined in your absence, exparte as per law.

(By Order of the Hon'ble Court)
CH.R.CH. PRASAD, Advocate
Kottavalasa, VZM Dist,
Cell: 9440070174.

IN THE HON'BLE COURT OF THE II ADDL. JUNIOR CIVIL JUDGE AT: VISAKHAPATNAM
O.S.425/2019

Between:
State Bank of India, RACPC-1 Visakhapatnam, Rep. by its Manager ... Plaintiff
And:
Ajay Kumar Dugar ... Defendant

SUMMONS

To,
The Defendant :
Ajay Kumar Dugar, S/o. Kantilal Dugar, aged 33 years, R/at. D.No.26-24-11/1, Chaithanya Nagar, Near R.K. Hospital, Chinna Gantyada, Old Gajuwaka, Visakhapatnam-530026.

Please take notice that the above plaintiff has filed the suit against you for recovery of an amount of **Rs.8,88,972/-** together with subsequent interest and other reliefs. The above suit stands posted to **21-06-2023** for your appearance either in person or through a Pleader on the above said date in the said Court at **10:30 A.M** to answer the claim, failing which the matter will be disposed off as per law.

(By Order of the Hon'ble Court)
V. VISWANADHAM,
Advocate, Visakhapatnam,
Cell : 9989032163

IN THE HON'BLE COURT OF THE VI ADDL. SENIOR CIVIL JUDGE AT: VISAKHAPATNAM
O.S.130/2021

Between:
Vatsavai Suguna @ Sugunamma ...Plaintiff
And:
Edala Srinivas ... Defendant

SUMMONS

To,
The Defendant:
Edala Srinivas, S/o.Narayana Rao, Hindu, aged 40 years, R/at D.No.48-7-37, Srinagar, Visakhapatnam-16.

Please take notice that the plaintiff filed the above suit for declaration that the plaintiff is the absolute owner of plaint-c schedule property and delivery of vacant possession by evicting the defendant there from by removing the structures and mandatory injunction directing the defendant to remove the obstruction and grant permenent injunction restraining the defendant and his men from ever interfering with the plaintiff's joint right of usage and other reliefs. Therefore you are hereby requested to attend before the Hon'ble Court on **27-06-2023** at **10:30 A.M.,** in person or through an Advocate or otherwise the matter will be determined in your absence.

S.S. REDDY &
D.S. RAMA RAJU
Advocates, Visakhapatnam,
Cell: 9866465979

IN THE HON'BLE COURT OF THE JUNIOR CIVIL JUDGE AT : KOTHAVALASA
O.S.1/2017

Between:
Adduri Mahalakshmi ... Plaintiff
And:
Adduri Demudu (died) & others ... Defendants

SUMMONS

To,
D-8: Adduri Sriramulu, S/o. Late Appalakonda, Retired Dockyard Employee, R/o Papayyarajupalem, Pendurthy Mandal, Visakhapatnam District.
D-9: Gorapalli Lakshmi, W/o. Babu Rao, R/o Sujatha Nagar, Pendurthy Mandal, Visakhapatnam District.

Please take notice that the above named plaintiff has instituted the above suit against you and the matter stands posted to **18-07-2023** for your appearance. You are hereby summoned to appear before the Hon'ble Court either in person or through duly instructed Advocate on **18-07-2023** at **10:30 A.M** in the above Court to answer all material questions, failing which the suit will be heard and determined in your absence, exparte as per law.

(By Order of the Hon'ble Court)
CH.R.CH. PRASAD, Advocate
Kottavalasa, VZM Dist,
Cell: 9440070174.

BEFORE THE HONOURABLE I ADDL.SENIOR CIVIL JUDGE VISAKHAPATNAM. E.P. 185 OF 2021
O.S. 649 OF 2015

Between : **Mandala Srinivasa Rao**
And
Cheepiripalli Apparao ..Decree Holder/Plaintiff
Judgment Debtor/Defendant

To
Cheepiripalli Apparao, son of Kannayya, Hindu, aged about 52 years, residing at Door No :7-73, Sanjay Gandhi Nagar, Adaviravam Road, Visakhapatnam. Presently at Bhagyalakshmi Heights, Plot no.101, Bindranagar, Beside Stadium, Opp double road, PM Palem, Visakhapatnam 530 041

HG DT: 28th June 2023

Whereas the decree holder filed the above execution proceedings against you for recovery of decree amount upon the decree dated: 19th February 2019 together with subsequent interest and cost. You are hereby summoned to appear before the Honourable Court in person or by pleader duly instructed, and able to answer all material questions relating to the suit, or who shall be accompanied by some person able to answer all such questions on :28th June 2023 at 10.30 AM to answer the claim; and as the day fixed for your appearance is appointed for the final disposal of the proceedings. Take notice that in default of your appearance on the day before mentioned, the proceedings will be heard and determined in your absence.

VOLETI GOPAL, Advocate, 49-9-3, Madhuranagar, Visakhapatnam-16. **Cell: 9676551782**

చెరువు నీరే తాగు నీరు?

గ్యాలరీలో శుద్ధికాకుండానే సరఫరా
ప్రజల ఆరోగ్యాలతో ఆటలు

పూర్తిగా పాడైపోయిన బ్రిటీష్ కాలం నాటి గ్యాలరీ

ప్రజాశక్తి - ఆరిలోవ : రిజర్వాయర్‌లో నీటిని అన్ని రకాలుగా శుద్ధి చేసి ప్రజలకు సరఫరా చేయాల్సిన జివిఎంసి నీటి సరఫరా విభాగం చెరువు నీటినే నేరుగా ప్రజలకు అందిస్తోంది. ముడసర్లోవ రిజర్వాయర్ నుంచి గ్యాలరీకి వచ్చే నీరు ఏమాత్రం శుద్ధికాకుండానే సరఫరా జరుగుతోంది. దీంతో ఆరోగ్యంపై ప్రజలు ఆందోళన చెందుతున్నారు. వాస్తవంగా ముడసర్లోవ రిజర్వాయర్ నుంచి గ్యాలరీకి వచ్చిన నీరు సహజ పద్ధతిలో శుద్ధికావాల్సి ఉంది. బ్రిటీష్ కాలంలో ఇక్కడ శుద్ధి చేసే గ్యాలరీ ఏర్పాటుచేశారు. అప్పట్లో గరుకుగా ఉండే ఇసుక, గుళకరాళ్ల లేయర్లుగా వేసి సహజ సిద్ధంగా నీటిని శుద్ధి చేసేవారు. ప్రస్తుతం ఈ గ్యాలరీ పూర్తిగా పాడైపోయింది. ఇసుక మట్టిగా మారిపోయి మీద నాచు కట్టడంతో చెరువు నుంచి వచ్చిన నీరు లోనికి ఇంకే పరిస్థితి లేకుండా పోయింది. దీంతో గ్యాలరీలోకి వచ్చిన నీరు ఏమాత్రం శుద్ధి కావడంలేదు. నేరుగా చెరువు నీటినే ప్రజలకు తాగు నీరుగా సరఫరా చేస్తున్నారు. ముడసర్లోవ రిజర్వాయర్ నుంచి సరఫరా చేస్తున్న నీరు రంగు మారి ఉండడం, నీచు కంపు కొట్టడం, నీటిలో నలకలు ఉండడంతో ప్రజలు ఆందోళన చెందుతున్నారు. ఈ నీటిని తాగితే ఎక్కడ అనారోగ్యం పాలవుతామోనని భయపడుతున్నారు. దీనిపై అధికారులకు, నాయకులకు ఎన్నిసార్లు ఫిర్యాదులు చేసినా పట్టించుకోవడం లేదని స్థానికులు ఆరోపిస్తున్నారు. రిజర్వాయర్ భూములు రక్షణ పేరుతో సుమారు రూ.9 కోట్లతో రక్షణ గోడ నిర్మించారు. ప్రజల ఆరోగ్యంతో ముడిపడి ఉన్న మంచినీటిని అందించే దిశగా ఎటువంటి చర్యలు చేపట్టక పోవడం అన్యాయమని ప్రజలు అంటున్నారు. ముడసర్లోవ రిజర్వాయర్ నీటిని శాస్త్రీయ పద్ధతిలో శుద్ధి చేసే ప్రక్రియపై దృష్టి పెట్టక పోవడంపై సర్వత్రా విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. బ్రిటీష్ కాలం నాటి గ్యాలరీనే తూతూ మంత్రంగా రిపేర్లు చేసి చేతులు దులుపుకుంటున్నారు. పాలకులకు, అధికారులకు కమీషన్లు కురిపించే ప్రాజెక్టులే తప్ప ప్రజలకు ఉపయోగపడే పనులు చేయడంలేదని స్థానికులు బహిరంగంగానే విమర్శిస్తున్నారు. ఇప్పటికైనా పాలకులు, అధికారులు స్పందించి సుమారు లక్షకు పైగా ఉండే పేద, బడుగు, బలహీన వర్గాల ప్రజలు నివాసాలకు ముడసర్లోవ రిజర్వాయర్ నుంచి శాస్త్రీయ పద్ధతిలో నీటిని శుద్ధి చేసి సరఫరా చేయాలని కోరుకుంటున్నారు.

నేరాలు ఘోరాలు

చోరీ కేసుల్లో నిందితుల అరెస్ట్

ప్రజాశక్తి - ఎంవిపి.కాలనీ

వేర్వేరు చోరీ కేసుల్లో నిందితులను శనివారం పోలీసులు పట్టుకున్నారు. కేసుల వివరాలను నగర పోలీస్ కమిషనర్ సిఎం త్రివిక్రమ్ వర్మ మీడియాకు వెల్లడించారు. ఆయన కథనం మేరకు.. నాలుగో పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో ఈ నెల 1 రాత్రి 10:30 గంటలకు విజయనగరం టిపి సీతారామయ్య వీధికి చెందిన కె.జయ విశాఖపట్నం రైల్వే స్టేషన్ సమీపంలోని శ్రీనివాస కల్యాణ మండపం సమీపాన నడుచుకుని వెళ్తుండగా ఆమె మెడలోని రూ.1,50,000 విలువైన మూడు తులాల బరువు కలిగిన బంగారం గొలుసు, నల్లపూసల తాడును గుర్తుతెలియని వ్యక్తి దొంగిలించాడు. ఈ మేరకు ఆమె శనివారం ఉదయం ఫిర్యాదు చేయగా పోలీసులు పశ్చిమగోదావరి జిల్లాకు చెందిన పుట్ట సతీష్‌ను నిందితుడిగా గుర్తించి అరెస్టు చేశారు. చోరీ సొత్తును స్వాధీనం చేసుకున్నారు.

మూడో పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో మే 21 అర్ధరాత్రి గుర్తుతెలియని వ్యక్తులు తమ ఇంట్లో ప్రవేశించి ఏడు తులాల బంగారు ఆభరణాలు, ఒక లెనోవా ట్యాబ్, ఎంఐ సెల్‌ఫోన్, వెండి పట్టీలు, దొంగతనం చేశారని రాంనగర్ ప్రాంతానికి చెందిన సుండి ప్రసాద్ ఫిర్యాదు చేయగా పోలీసులు సాంకేతిక ఆధారాల లభ్యతతో విచారణ అనంతరం విశాఖపట్నం వన్ టౌన్ ఏరియాకు చెందిన ఆత్మకూరి కృష్ణను అరెస్టు చేశారు.

వ్యక్తిపై అట్రాసిటీ కేసు

ప్రజాశక్తి - ఆరిలోవ : ప్రభుత్వ స్థలాన్ని ఆక్రమించి నిర్మాణం చేపట్టడాన్ని అడ్డుకున్న రెవెన్యూ సిబ్బందిపై దాడి చేసిన వ్యక్తిపై ఆరిలోవ పోలీసులు ఎస్‌సి, ఎస్‌టి అట్రాసిటీ కేసు నమోదు చేశారు. బిటిఆర్ నగర్‌లో సర్వే నెంబరు 55లో కొండ పోరంబోకు స్థలాన్ని ఆక్రమించి నిర్మాణం చేపడుతున్నారు. తహశీల్దారు ఆదేశాల మేరకు నిర్మాణాన్ని తొలగించేందుకు వెళ్లిన రెవెన్యూ సిబ్బందిపై మొల్లి హేమంత్‌కుమార్ దుర్భాషలాడి, దాడి చేసిన సంగతి తెలిసిందే. రెవెన్యూ సిబ్బంది శుక్రవారం ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఆరిలోవ పోలీసులు అట్రాసిటీ కేసు నమోదు చేశారు. ఈ కేసును ఏసిపి దర్యాప్తు చేస్తున్నారు.

నేడు వైఎస్ఆర్ యంత్ర సేవా పథకం మేళా

ప్రజాశక్తి-పద్మనాభం : ఆనందపురం మండలం చందక పంచాయతీ జగన్నాథపురం గ్రామంలో ఆదివారం వైఎస్ఆర్ యంత్ర సేవా పథకం మెగా మేళాను నిర్వహిస్తున్నట్లు మండల వ్యవసాయశాఖాధికారి ఎంవి.చలం శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ మేళాలో పద్మనాభం మండలం బిఆర్.తాళ్లవలస గ్రామానికి చెందిన పరదేశమ్మతల్లి రైతు మిత్రగ్రూపునకు, తునివలస గ్రామానికి చెందిన బంగారమ్మ రైతుమిత్ర, పొట్నూరు గ్రామానికి చెందిన పరదేశమ్మ తల్లి రైతు మిత్ర, రేవిడి గ్రామానికి చెందిన రమణ రైతు మిత్ర గ్రూపులు వైఎస్ఆర్ యంత్ర సేవాపథకం క్రింద యూనిట్లు మంజూరైనట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమానికి ఆయా రైతు మిత్ర సంఘాల సభ్యులు హాజరు కావాలని కోరారు.

కృష్ణాపురంలో కప్పాకప్పా నీలాలు

ప్రజాశక్తి-పద్మనాభం : మండలంలోని కృష్ణాపురంలో కప్పాకప్పా నీలాలు కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. గ్రామంలో వర్షం కోసం కప్పను పసుపు గుడ్డలో పెట్టి పిల్లలతో కావిడి కట్టి తిరిగారు. కావిడి మోస్తున్న పిల్లలపై మహిళలు పలువు నీరు పోసి వర్షం పడాలని మొక్కుకున్నారు. అనంతరం గ్రామంలోని యర్రచెరువులో పుట్ట పూజలు చేసి కప్పను విడిచి పెట్టారు. ఏటా ఈ కార్యక్రమాన్ని గ్రామస్తులు నిర్వహిస్తారు. ఈ కార్యక్రమంలో గ్రామపెద్దలు సుంకర నారాయణరావు, ఎస్.బంగారునాయుడు, బోని బంగారమ్మ, సూరాల దేవుళ్ళు, పాల్గొన్నారు.

నాడు - నేడు పనుల పరిశీలన

ప్రజాశక్తి -భీమునిపట్నం : మండలంలోని పలు ప్రభుత్వ పాఠశాలల్లో జరుగుతున్న నాడు, నేడు పనుల పురోగతిని సమగ్ర శిక్ష ఇఇ నరసింహారావు, ఎంఇఒ కె.బాలామణి, ఎఇ మహాలక్ష్మి శనివారం పరిశీలించారు. మద్దిలపేట, ముద్దాడపేట, బోడమెట్టపాలెం, దాకమర్రి, మజ్జిపేటల్లో ఉన్న మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలు, మజ్జివలస, తాటితూరు జెడ్పీ హైస్కూళ్లను వారు సందర్శించారు. 12వ పాఠశాలలు పున:ప్రారంభమయ్యే నాటికి పనులు పూర్తి స్థాయిలో పూర్తిచేయాలని సంబంధిత కాంట్రాక్టర్లను ఆదేశించారు.

డిసిసిపి కోర్సుతో ఉపాధి అవకాశాలు

ప్రజాశక్తి -భీమునిపట్నం : స్థానిక ప్రభుత్వ మహిళా పాలిటెక్నిక్ కళాశాలలో ఉన్న డిప్లమో ఇన్ కమర్షియల్ అండ్ కంప్యూటర్ ప్రాక్టీస్ కోర్సు (డిసిసిపి) ద్వారా మెరుగైన వేతనంతో కూడిన ఉద్యోగాలు లభిస్తాయని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ సి హెచ్.మురళీకృష్ణ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. మూడేళ్ల పాటు చదివే ఈ కోర్సులో కామర్స్, ఎం ఎస్ ఆఫీస్, టాలీ, డిటిపి, మల్టీ మీడియా, సి.లాంగ్వేజ్ తదితర సబ్జెక్టులు, టైప్ రైటింగ్, షార్ట్ హ్యాండ్ బోధిస్తామని వివరించారు. టైప్ రైటింగ్ హయ్యర్ గ్రేడ్, షార్ట్ హ్యాండ్ లోవర్ సర్టిఫికెట్లు ఇస్తామని పేర్కొన్నారు. డిప్లమో ఇన్ కమర్షియల్ అండ్ కంప్యూటర్ ప్రాక్టీస్ పాసైన విద్యార్థులు నేరుగా బి.కామ్ రెండో ఏడాదిలో ప్రవేశం పొందవచ్చని తెలిపారు. బిబిఎం, బిఎల్, సిఎ వంటి ఇతర కోర్సుల్లో కూడా ప్రవేశం పొందవచ్చని తెలిపారు. ఎన్‌ఎండిసి, షార్, ఎన్‌ఆర్‌ఎస్‌సి వంటి ప్రభుత్వ రంగ సంస్థల్లో అప్రెంటిస్ షిప్ అవకాశం కల్పిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ కోర్సు పాసైన విద్యార్థులు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థల్లో ఉన్నతమైన ఉద్యోగాలు పొందుతున్నట్లు వివరించారు. పాలిసెట్ -23 రాసిన విద్యార్థులు ఈ కోర్సు ఆప్షన్ పెట్టుకునేందుకు అవకాశం ఉందని తెలిపారు. ఉపకార వేతనం, హాస్టల్ సదుపాయం ఉందని పేర్కొన్నారు.

బిఆర్‌టిఎస్ బాధితులకు 150 గజాలు ఇవ్వాలి

ప్రజాశక్తి-సింహాచలం : అడవివరం - గోశాల బిఆర్‌టిఎస్ రోడ్డు బాధితులతో అధికారులు సమావేశమయ్యారు. రోడ్డు పనుల్లో భాగంగా ఇల్లు కోల్పోతున్న యజమానులకు 60 గజాలకు బదులు 150 గజాలు ఇవ్వాలని, కోరుకున్న విధంగా నష్టపరిహారం టిడిఆర్‌లు ఇవ్వాలని బాధితులు కోరారు. ఈ కార్యక్రమంలో వార్డు కార్పొరేటర్ పీవీ నరసింహులు, టిడిపి విశాఖ పార్లమెంటు నియోజకవర్గం కార్యదర్శి పాసర్ల ప్రసాద్, 98వ టిడిపి అధ్యక్షులు పంచదార శ్రీనివాసరావు, వైసిపి నాయకులు ఎర్రవరం బాబు, కొలుసు ఈశ్వరరావు, అడవివరం సహకార పరపతి సంఘం అధ్యక్షులు కర్రి అప్పలస్వామి, పీతల అప్పలరాజు, లంక సత్తిబాబు, గంట్ల కిరణ్, జోనల్ కమిషనర్ మల్లునాయుడు, జివిఎంసి అధికారులు, స్థానిక పెద్దలు పాల్గొన్నారు.

క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం

టోర్నమెంట్‌ను ప్రారంభిస్తున్న మహేష్

ప్రజాశక్తి -యంత్రాంగం

తగరపువలస : భీమిలి మండలం తాళ్లవలసలో క్రికెట్ టోర్నమెంట్ శనివారం ప్రారంభమైంది. టోర్నమెంట్‌ను నియోజకవర్గ వైసిపి ఇంఛార్జి ముత్తంశెట్టి మహేష్ ప్రారంభించారు. జివిఎంసి వలందపేట ఎస్‌కెఎంఎల్- ఆనందపురం మండలం బొడ్డపాలెం జట్ల మధ్య తొలి మ్యాచ్ జరిగింది. ఇరు జట్ల క్రీడాకారులను పరిచయం చేసుకున్న అనంతరం బ్యాటింగ్ చేసి టోర్న మెంట్‌ను మహేష్ ప్రారంభించారు. నియోజకవర్గంలోని 64 జట్లు పాల్గొనున్నట్లు టోర్నమెంట్ నిర్వాహకులు చిల్ల హరి తెలిపారు. బోయి సూరిబాబు జ్ఞాపకార్థం అతని కుమారుడు వెంకటరావు క్రీడాకారులకు జెర్సీలు అందజేశారు. మాజీ సైనికులు బోయి అప్పలరెడ్డి షీల్డులు అందజేశారు.

ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు పుట్టిన రోజు సందర్భంగా ఈ నెల 12వ తేదీ వరకు టోర్నమెంట్ నిర్వహించనున్నట్లు నిర్వాహకులు వెల్లడించారు. టోర్నమెంట్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఎఎంసి చైర్మన్ యలమంచిలి సూర్య నారాయణ, వైసిపి పంచాయతీ అధ్యక్షులు అక్కరమాని అప్పలనాయుడు, పార్టీ మండల యూత్ ప్రెసిడెంట్ చిల్ల హరి, ఉప సర్పంచ్ బుద్ధరాజు సత్యనారాయణరాజు, నాయకులు వై గోవింద, వేణురాజు తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి -ములగాడ : ఇండస్ట్రీ కాలనీ యూత్ ఆధ్వర్యాన కాలనీ మైదానంలో ఇండస్ట్రీ కాలనీ యూత్ క్రికెట్ టోర్నమెంట్‌ను శనివారం వార్డు కార్పొరేటర్ కొణతాల సుధ ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ యువత క్రీడల్లో రాణించాలని కోరారు. ఈ కార్యక్రమంలో 61వ వార్డు వైసిపి వార్డు ఇన్‌ఛార్జి దాడి సత్యనారాయణ, నాయకులు కొల్లి నూకరెడ్డి, బుస అప్పలరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మీడియా సమావేశంలో వివరాలు వెల్లడిస్తున్న గోపీనాథ్‌రెడ్డి, జబర్దస్త్ ఫేమ్ రష్మీ

4 నుంచి మహిళా టి20 క్రికెట్

ప్రజాశక్తి -పిఎం పాలెం : మహిళా టి20 క్రికెట్ మ్యాచ్‌లు ఈ నెల 4వ తేదీ నుంచి 11వ తేదీ వరకు నార్త్ జోన్ అకాడమీ మైదానం విజయనగరంలో నిర్వహిస్తున్నారు. మహిళా క్రికెట్ టోర్నీ టి20కు సంబంధించి పిఎం.పాలెంలోని ఎసిఎ- విడిసిఎ క్రికెట్ స్టేడియంలో శనివారం సాయంత్రం ఆంధ్రా క్రికెట్ మీడియా సమావేశం నిర్వహించారు. ఈ టి20 క్రికెట్ టోర్నమెంట్‌కు బ్రాండ్ అంబాసిడర్‌గా జబర్దస్త్ ఫేం రష్మీ పాల్గొన్నారు. అనంతరం ఎసిఎ సెక్రటరీ గోపీనాథ్‌రెడ్డి మాట్లాడుతూ ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యాన మహిళ టి20 సీజన్ 1 గతంలో నిర్వహించామని, ఈ సీజన్‌లో కూడా బిపిఎల్ నిబంధనలు వర్తిస్తాయని తెలిపారు. గత ఏడాది మహిళా టి20 నిర్వహించిన తొలి రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్ నిలిచిందన్నారు. 4వ తేదీ నుంచి 11వ తేదీ వరకు నిర్వహించే ఈ టి20లో నాలుగు జట్లు పాల్గొంటున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రా క్రికెట్ అసోసియేషన్ సిఇఒ శివారెడ్డి పాల్గొన్నారు.

వైభవంగా నృసింహ జయంతి

ప్రజాశక్తి-సింహాచలం: సింహాచలం దేవస్థానంలో నృసింహ జయంతిని పురస్కరించుకొని శనివారం ఉదయం నుంచి ప్రత్యేక పూజలు నిర్వహించారు. సాయంత్రం కృష్ణాపురం వద్దనున్న నూతన గోశాలలో స్వామి విగ్రహం వద్ద ప్రత్యేక పూజలు జరిపారు. ప్రత్యేక హోమాలు, అభిషేకాలను అర్చకులు నిర్వహించారు. పూజల అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు అందించారు. ఈ కార్యక్రమంలో అర్చకులు, ట్రస్టు బోర్డు సభ్యులు వై.శ్రీనివాసరావు, ట్రస్టు బోర్డు సభ్యులు గంట్ల శ్రీనుబాబు, దినేష్ రాజు పాల్గొన్నారు.

రెజ్లర్ల అరెస్టులను ఖండిస్తూ కొవ్వొత్తుల ప్రదర్శన

ప్రజాశక్తి-కంచరపాలెం : ఢిల్లీలో మహిళా రెజ్లర్లపై విరుచుకు పడి అరెస్టులు చెయ్యడాన్ని ఖండిస్తూ ఐద్వా కంచరపాలెం జోన్ కమిటీ ఆధ్వర్యాన మర్రిపాలెం శివనగర్‌లో కొవ్వొత్తుల ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా ఐద్వా జోన్ అధ్యక్ష, కార్యదర్శులు కె.అనురాధ, ఎ.పుష్ప, సహాయ కార్యదర్శి ఎం.జయలక్ష్మి మాట్లాడుతూ, లైంగిక వేధింపులపై శాంతియుతంగా 42 రోజులు నుంచి మల్లయోధులు పోరాటం చేస్తున్నా బిజెపి ప్రభుత్వానికి చలనం లేదన్నారు. అత్యంత కిరాతకంగా వ్యవహరించి లాఠీఛార్జ్ చేసి, రోడ్డుపై అరెస్టులు చెయ్యడం దుర్మార్గం అన్నారు. బిజెపి ఎంపీ బ్రిజ్ భూషణ్‌ను, హర్యానా మంత్రి సందీప్ సింగ్‌ను అరెస్టు చేయాలని, ప్రభుత్వ పదవుల నుంచి బర్తరఫ్ చేయాలని డిమాండ్ చేశారు.

కొవ్వొత్తులతో ప్రదర్శనలో పాల్గొన్న మహిళలు

ప్లాస్టిక్ కాలుష్యంపై రోడ్డుషోలో స్టీల్‌ప్లాంట్ ఉద్యోగులు

ప్లాస్టిక్ కాలుష్యంపై రోడ్ షో

ప్రజాశక్తి-ఉక్కునగరం : ప్రపంచ పర్యావరణ దినోత్సవంలో భాగంగా విశాఖ స్టీల్‌ప్లాంట్ పర్యావరణ విభాగం ఆధ్వర్యాన "బీట్ ప్లాస్టిక్ పొల్యూషన్" థీమ్‌ను ప్రచారం చేస్తూ రోడ్ షో నిర్వహించారు. లెర్నింగ్ అండ్ డెవలప్‌మెంట్ సెంటర్, అడ్మినిస్ట్రేషన్ భవనం ముందు నిర్వహించిన కార్యక్రమంలో డిపార్ట్‌మెంట్ హెడ్ నేతృత్వంలోని పర్యావరణ నిర్వహణ విభాగానికి చెందిన 50 మందికిపైగా ఉద్యోగులు పాల్గొన్నారు. "మెరుగైన పర్యావరణం-ఉత్తమమైన భవిష్యత్తు, భూమిని రక్షించండి అంటూ నినదించారు.

వెంకటేశ్వర్లుకు స్వాగతం పలుకుతున్న ప్రముఖులు

మంచికంటి వెంకటేశ్వర్లుకు స్వాగతం

ప్రజాశక్తి-సీతమ్మధార : మరో గ్రంథాలయోద్యమం పేరుతో రాష్ట్ర వ్యాప్తంగా బైక్ మీద సంచారం చేస్తున్న ఒంగోలుకు చెందిన మంచికంటి వెంకటేశ్వర్లు శనివారం విశాఖపట్నం చేరుకున్నారు. పౌర గ్రంథాలయానికి వచ్చిన ఆయనకు గ్రంథాలయం సహ కార్యదర్శి డాక్టర్ బివి.సూర్యారావు స్వాగతం పలికారు. ఈ సందర్భంగా నిర్వహించిన సమావేశంలో మిత్ర సాహితి వర్మ, అరసం కార్యదర్శి ఉప్పల అప్పలరాజు, మస్తాన్ రెడ్డి, విశాలాంధ్ర బుక్ హౌస్ రాజు, రచయిత్రి కత్తి పద్మ తదితరులు పాల్గొన్నారు. అనంతరం వెంకటేశ్వర్లు మాట్లాడుతూ, తాను ఒంగోలులో బయలు దేరి రాయలసీమ చుట్టివచ్చి కోస్తా జిల్లాల మీదుగా ఉత్తరాంధ్రకు వచ్చానని తెలిపారు. ప్రజల వద్దకు పుస్తకం తన నినాదమని చెప్పారు. సేవాతత్పరులు గ్రంథాలయాలను ప్రోత్సహించాలని కోరారు. పాఠశాలల్లో గ్రంథాలయాలు పిల్లలకు దేవాలయాలన్నారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ ప్రతినిధి దుర్గారాణి, రచయిత హనుమంతరావు తదితరులు పాల్గొన్నారు.

అనుమతిలేని పోస్టర్ల తొలగింపు

ప్రజాశక్తి-సీతమ్మధార : జివిఎంసి జోన్ 3 పరిధిలో ఎసిపి వెంకటేశ్వర్లు ఆదేశాల మేరకు గోడలపై అనుమతి లేకుండా ఏర్పాటుచేసిన పోస్టర్లను తొలగించినట్లు టిపిఎస్ తేజ తెలిపారు. శనివారం అర్ధరాత్రి రెండు గంటల సమయంలో పోస్టర్లను అతికిస్తున్న వారిని పట్టుకుని బైకు సీజ్ చేసినట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో పట్టణ ప్రణాళిక ప్లానింగ్ సెక్రటరీ పాల్గొన్నారు.

రిటర్నింగ్ వాల్ నిర్మాణ పనుల పరిశీలన

ప్రజాశక్తి-సింహాచలం: జివిఎంసి 98వ వార్డు పరిధి సాయి మాధవనగర్‌లో రూ.19.90 లక్షలతో చేపట్టిన రిటైనింగ్ వాల్ నిర్మాణ పనులను వార్డు కార్పొరేటర్ పీవీ నరసింహం గుడ్ మార్నింగ్ కార్పొరేటర్ కార్యక్రమంలో భాగంగా పరిశీలించారు. నాణ్యతగా నిర్మించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జివిఎంసి పబ్లిక్ వర్క్ ఇన్‌స్పెక్టర్ రామారావు, కాలనీవాసులు పాల్గొన్నారు.

రిటర్నింగ్ వాల్ పనులపై పలు సూచనలిస్తున్న కార్పొరేటర్ పీవీ.నరసింహం

ఘనంగా ఆర్‌కె టౌన్‌షిప్ వార్షికోత్సవం

వార్షికోత్సవం సందర్భంగా కేక్ కట్ చేస్తున్న బాలాజీ

ప్రజాశక్తి -గాజువాక : గాజువాక ఆర్‌కె టౌన్‌షిప్ రియల్ ఎస్టేట్ కంపెనీ ఆఫీసులో శనివారం 31వ వార్షికోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో భాగంగా బ్రాంచ్ మేనేజర్ బాలాజీ ముందుగా కేక్ కట్ చేశారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ, గడిచిన 31 సంవత్సరాలుగా లక్షలాదిమందికి సొంతింటి కలను నెరవేర్చామని తెలిపారు. అతి తక్కువ ధరకు ఇంటి స్థలాన్ని అమ్మడం వల్ల పేద, మధ్యతరగతి ప్రజలు సొంతింటిని నిర్మించుకోగలిగారని చెప్పారు. భవిష్యత్తులో తమ వ్యాపారంలోకి మరో రెండు వెంచర్లు రాబోతున్నాయని తెలిపారు. ఈ సందర్భంగా ఖాతాదారులకు, రైతులకు, మార్కెటింగ్ సిబ్బందికి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెటింగ్ సిబ్బంది, ఆఫీస్ సిబ్బంది పాల్గొన్నారు.

అప్పన్నను దర్శించిన మంత్రులు

ప్రజాశక్తి-సింహాచలం: సింహాద్రి అప్పనను శనివారం ఎక్సైజ్ శాఖ మంత్రి కె.నారాయణస్వామి, సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి మెరుగు నాగార్జున దర్శించుకున్నారు. వీరికి ఆలయ అధికారులు ఆలయ సంప్రదాయం ప్రకారం స్వాగతం పలికారు. వీరు ముందుగా కప్పస్తంభాన్ని ఆలింగనం చేసుకున్నారు. బేడా మండపం చుట్టూ ప్రదక్షిణ చేశారు. స్వామి అంతరాలయంలోనూ, గోదాదేవి సన్నిధిలోనూ, గోత్రనామాలతో ప్రత్యేక పూజలు జరిపారు. అనంతరం ఆస్థాన మండపంలో అర్చకులు ఆశీర్వదించారు. వారికి ఆలయ అధికారులు స్వామి ప్రసాదాన్ని అందించారు.

ఉచితంగా మానసిక వైద్యం

ప్రజాశక్తి -భీమునిపట్నం : మండలంలోని తాళ్లవలస పిహెచ్‌సిలో మానసికంగా బాధపడే వారికి ప్రతి మూడో శుక్ర వారం ఉచితంగా వైద్యం, మందులు అందజేయ నున్నట్లు మానసిక వైద్యులు తేజస్విని శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. దిగులు, మూర్ఛ వ్యాధులు, తనకు తాను మాట్లాడుకోవడం, భయం, నిద్ర లేమి, అతి శుభ్రం, మత్తు పదార్థాలు అతిగా వాడే వారిని గుర్తించి ఉచితంగా వైద్యం అందజేస్తామని పేర్కొన్నారు. జిల్లా ప్రభుత్వ ఆసుపత్రుల సమన్వయకర్త డాక్టర్ రమేష్ కిషోర్ పర్యవేక్షణలో ఈ కార్యక్రమం జరుగుతుందని తెలిపారు. మానసిక ఆరోగ్య కార్యక్రమంలో భాగంగా జిల్లాలోని ప్రతి పిహెచ్‌సిలో మానసిక వైద్యం, మందులు ఉచితంగా అందిస్తామని తెలిపారు.

పరిసరాల పరిశుభ్రత అందరి బాధ్యత

ప్రజాశక్తి- ములగాడ : పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, అప్పుడే ఆరోగ్యవంతమైన సమాజాన్ని నిర్మించగలమని కార్మిక నాయకుడు బి. సత్యానందం అన్నారు. మల్కాపురంలోని శాఖా గ్రంథాలయంలో నిర్వహిస్తున్న బాలల వేసవి శిక్షణా శిబిరంలో భాగంగా శనివారం ఆయన స్వచ్ఛభారత్ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా సత్యానందం మాట్లాడుతూ, ముఖ్యమంత్రి పిలుపుమేరకు ప్రతి మొదటి శనివారం గ్రంథాలయాల్లో "మనం- మన గ్రంథాలయం" అనే కార్యక్రమంలో స్వచ్ఛందంగా ప్రజలు పరిశుభ్రత కార్యక్రమంలో పాల్గొంటున్నారని తెలిపారు. అనంతరం కవి కె.సత్తిరాజు ఆధ్వర్యాన చిన్నారులు, స్థానిక యువజనులు కలిసి గ్రంథాలయాన్ని, గ్రంథాలను శుభ్రం చేశారు. కార్యక్రమాన్ని గ్రంథాలయ అధికారి వి.అజయ్ కుమార్ పర్యవేక్షించారు. అనంతరం చిన్నారులు స్వచ్ఛభారతపై నాటికలను ప్రదర్శించారు. పాటలను పాడారు. ఈ పరిశుభ్రత కార్యక్రమంలో పాల్గొన్న వారిని జాతీయ సేవా పథకం జిల్లా ప్రోగ్రాం అధికారి ఇపిఎస్.భాగ్యలక్ష్మి అభినందించారు.

పాఠశాల విద్య నిర్వీర్యం : టిడిపి

ప్రజాశక్తి -భీమునిపట్నం : రాష్ట్ర ప్రభుత్వ విధానాల వల్లపాఠశాల విద్య నిర్వీర్యం అవుతుందని టిడిపి రాష్ట్ర కార్యదర్శి గంటా నూకరాజు విమర్శించారు. స్థానిక విలేకర్లతో శనివారం ఆయన మాట్లాడుతూ, క్రమంగా స్కూల్ అసిస్టెంట్‌లను తగ్గించాలన్న దురుద్దేశంతో ప్రభుత్వం అనుసరిస్తున్న విద్యా విధానం ఉందన్నారు. ఉపాధ్యాయ పోస్టులు ఖాళీలు లేవని చూపించి, డిఎస్‌సి నోటిఫికేషన్‌ను విడుదల చేయకుండా ప్రభుత్వం మోసగిస్తోందని ఆరోపించారు. ప్రభుత్వ విధానాలు పేద పిల్లలకు చదువును దూరం చేసేలా ఉన్నాయని ధ్వజమెత్తారు.

వాలంటీర్లకు సన్మానం

ప్రజాశక్తి-యంత్రాంగం :

ఆరిలోవ : జివిఎంసి 13వ వార్డు కార్పొరేటర్ కెల్ల సునీత ఆధ్వర్యాన ఆరిలోవ కాలనీ చివరి బస్టాపు వద్ద ఉన్న జివిఎంసి కల్యాణమండపంలో వాలంటీర్లను శనివారం సన్మానించారు. తూర్పు నియోజకవర్గ వైసిపి సమన్వయకర్త అక్కరమాని విజయ నిర్మల ముఖ్యఅతిథిగా పాల్గొని వార్డు పరిధిలో ఉత్తమ సేవలందించిన వాలంటీర్లను సన్మానించారు. ఈ సందర్భంగా అక్కరమాని విజయనిర్మల, కార్పొరేటర్ కెల్ల సునీత మాట్లాడుతూ, ప్రభుత్వానికి, ప్రజలకు వారధులుగా వాలంటీర్ వ్యవస్థను ఏర్పాటుచేసిన ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. సూర్యుడు ఉదయించక ముందే అవ్వా, తాతల తలుపు తట్టి పెన్షన్లు అందిస్తున్న వాలంటీర్ల సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో జోనల్ కమిషనర్ కనక మహాలక్ష్మి, వార్డు వైసిపి ఇన్‌ఛార్జి కెల్ల సత్యనారాయణ, నాయకులు, సచివాలయ కన్వీనర్లు, గృహ సారథులు పాల్గొన్నారు.

సీతమ్మధార: వాలంటీర్లు ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారధులని జివిఎంసి 25వ వార్డు కార్పొరేటర్ సారిపల్లి గోవిందు అన్నారు. సీతమ్మపేటలోని గణేష్‌నగర్, రాజేంద్రనగర్, మధురానగర్ పరిధిలో ఉన్న సచివాలయాల వాలంటీర్లకు పురస్కారాల వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రజల సమస్యలు గుర్తించి వాటి పరిష్కారానికి వాలంటీర్లు కృషిచేస్తూ, ప్రభుత్వానికి మంచి పేరు తేవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎపిడిఓ దుర్గాప్రసాద్, సచివాలయం కన్వీనర్లు సారిపిల్లి సంతోష్, పోతిబంతి హరికృష్ణ, బొమ్మాళి రవి, వానపల్లి లక్ష్మణ్, బోనుల జయ, ఉప్పాడ చంద్రశేఖర్, నంబూరి పద్మ, వాలంటీర్లు పాల్గొన్నారు.

వాలంటీర్లను సన్మానిస్తున్న అక్కరమాని విజయనిర్మాల, కార్పొరేటర్ సునీత

నీలవేణికి డాక్టరేట్

ప్రజాశక్తి-విశాఖపట్నం : ఆంధ్రవిశ్వవిద్యాలయం విద్యా విభాగం పరిశోధక విద్యార్థిని బి.నీలవేణికి ఎయూ డాక్టరేట్ లభించింది. విభాగ ఆచార్యులు టి.షారోన్ రాజు పర్యవేక్షణలో 'ఏ స్టడీ ఆన్ ద జాబ్ శాటిస్‌ఫేక్షన్ ఆఫ్ టీచర్స్ అండ్ అకడమిక్ ఎచీవ్‌మెంట్ ఆఫ్ స్టూడెంట్స్ ఇన్ మోడల్ స్కూల్స్ ఆఫ్ నార్త్ కోస్టల్ డిస్ట్రిక్ట్స్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ అంశంపై జరిపిన పరిశోధనకు డాక్టరేట్ లభించింది. వీసీ ఆచార్య పివిజిడి ప్రసాదరెడ్డి డాక్టరేట్ ఉత్తర్వులను నీలవేణి స్వీకరించారు.

ఆలోచింపజేసిన నాటికలు

ప్రజాశక్తి- అనకాపల్లి

అనకాపల్లి జార్జి క్లబ్ వైకే నాగేశ్వరరావు నాటక కళాపరిషత్, ఆది లీల ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో జార్జి క్లబ్ ఆవరణలో కొణతాల వెంకట నారాయణమ్మ కళా ప్రాంగణంలో నిర్వహిస్తున్న ఉభయ తెలుగు రాష్ట్రాల ఆహ్వాన నాటిక పోటీలు రెండో రోజు కొనసాగాయి. ఇందులో భాగంగా శనివారం హైదరాబాద్ కళాంజలి వారు 'రైతే రాజు', గుంటూరు అభినయ ఆర్ట్స్ వారు 'అతీతం' నాటికలు ప్రదర్శించారు. కంచర్ల సూర్యప్రకాశరావు రచించి, కొల్లా రాధాకృష్ణ దర్శకత్వం వహించిన 'రైతే రాజు' నాటిక ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకుంది. దేశాన్ని రక్షించేది జవాన్ అయితే దేశంలో ప్రజలకు కూడు పెట్టేది రైతు పండించిన పంట. ప్రపంచంలో గుండుసూది నుంచి విమానం వరకు తయారు చేసిన వస్తువులకు తయారీదారు ధరను నిర్ణయిస్తాడు. కాని ఆరుగాలం కష్టించి పండించిన పంటకు మాత్రం ధరను నిర్ణయించే పరిస్థితి రైతుకు లేదు. మరో వైపు రైతు కల్తీ విత్తనాలు, ఎరువులు, మందులు, దళారులు వంటి శత్రువులు మధ్య బతకలేక అప్పుల ఊబిలో కూరుకుపోయి, ఆత్మహత్య చేసుకుంటున్నారు. రైతు మరోలా ఆలోచించి పంటకు విశ్రాంతి ఇస్తే దేశ ప్రజలు ఏం తిని బతుకుతారో ఆలోచించుకోవాల్సిన పరిస్థితి తెలియచెప్పేదే 'రైతే రాజు' నాటిక. ప్రదర్శనలో ప్రతి కళాకారుడు వాస్తవ పరిస్థితులను సమాజానికి తెలియజేప్పాలా నటించారు.

కీర్తిశేషులు శిష్టా చంద్రశేఖర్ నాటికీకరణలో, ఎన్.రవీంద్ర రెడ్డి దర్శకత్వంలో ప్రదర్శించిన 'అతీతం' నాటిక ద్వారా ప్రపంచీకరణ నేపథ్యంలో నిశ్శబ్ద హింస ద్వారా మనకు తెలియకుండానే బానిసత్వ జాడలు, కుటుంబ అనుబంధాలు, మమతా అనురాగాలను దూరం చేసి డబ్బు వెనక మనిషి పరుగు, కుటుంబం, సమాజం ఏ విధంగా మహా విధ్వంసానికి గురవుతున్నాయో తెలియజెప్పారు. నాటిక ప్రదర్శనలో ప్రతి కళాకారుడు తన పాత్రలో లీనమై జీవం పోశారు. నాటిక ప్రదర్శనలను నిర్వహిస్తున్న జార్జి క్లబ్ పాలకవర్గాన్ని, వైకే నాటక పరిషత్తు ప్రతినిధులు బొప్పన నరసింహారావు ఉరఫ్ బుజ్జి, జి మల్లికార్జునరావు, నడింపల్లి వెంకటేశ్వరరావులను ప్రేక్షకులు అభినందించారు. సమాజానికి సందేశాన్నిచ్చే మరిన్ని కార్యక్రమాలను రూపొందించాలని సూచించారు.

రైతే రాజు నాటికలో ఒక సన్నివేశం

జాతీయ ఈత పోటీలకు 'సంస్కృతి' విద్యార్థి ఎంపిక

ప్రజాశక్తి-పరవాడ

నిఖిల్ ప్రకాష్

స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో ఈ నెల 6 నుంచి 12 వరకు ఢిల్లీలో జరగనున్న జాతీయ స్థాయి ఈత పోటీలకు పరవాడ మండలం పి.భోనంగి సంస్కృతి గ్లోబల్ స్కూల్ చెందిన 12వ తరగతి విద్యార్థి ఎస్.నిఖిల్ ప్రకాష్ ఎంపికయ్యారు. ఈయన తిరుపతిలోని స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ ఆధ్వర్యంలో జనవరిలో నిర్వహించిన రాష్ట్ర స్థాయి 400 మీటర్ల ఫ్రీ- స్టైల్, 200 మీటర్ల బట్టర్ ఫ్లై ఈత పోటీల్లో రజిత పతకం సాధించి అండర్-19 విభాగంలో జాతీయ పోటీలకు ఎంపికైనట్లు ప్రిన్సిపల్ ఎన్.సీతాలక్ష్మి వెల్లడించారు. పాఠశాల స్పోర్ట్స్ డైరెక్టర్, స్విమ్మింగ్ కోచ్ జి.మధుబాబు దగ్గర శిక్షణ పొందుతున్న నిఖిల్ ప్రకాష్ ఆటలతో పాటు గాయకుడుగా, చదువులోనూ రాణిస్తున్నాడు. ఈ విద్యార్థి ప్రతిభకు మెచ్చి పాఠశాల చైర్మన్ పి.సూర్యనారాయణరెడ్డి రూ.5వేలు నగదు బహుమతిని అందజేశారు. సీఈవో నిశాంత్, కోచ్‌లు హరినాథ్ రెడ్డి, బషీర్, కో-ఆర్డినేటర్ రామలక్ష్మి, ఉపాధ్యాయులు అభినందనలు తెలిపారు.

జనం లేక నిర్మానుషంగా ఉన్న కశింకోట-బంగారుమెట్ట రోడ్డు

ఎండ వేడి, ఉక్కపోత

విలవిలలాడిన ప్రజలు

ప్రజాశక్తి -బుచ్చయ్యపేట

భానుడి ప్రతాపానికి రోడ్లన్నీ నిర్మానుష్యంగా మారాయి. ఉదయం నుండి ఉక్క పోతతో ప్రజలంతా విలవిలలాడిపోయారు. శుక్ర, శనివారాల్లో విపరీతమైన ఎండతోపాటుతో పాటు ఉక్క పోత చాలా ఎక్కువగా ఉంది. ఉదయం 8 గంటల నుండి ఎండ తీవ్రత పెరిగి సాయంత్రం ఐదు గంటల వరకు విపరీతమైన ఎండ కాసింది. దీంతో వాహనదారులు ప్రయాణాలను సైతం విరమించుకున్నారు. కసింకోట- బంగారుమెట్ట రోడ్డు వాహనదారుడు లేక నిర్మానుష్యంగా మారిపోయింది. తప్పని పరిస్థితుల్లో ప్రయాణం సాగించేవారు టోపీలు ధరించి ప్రయాణాలు సాగించారు. వృద్ధులు, చిన్నారులు ఎండవేడికి విలవిలలాడిపోయారు.

ఘనంగా కర్రి బాబీ జన్మదిన వేడుకలు

ప్రజాశక్తి- అనకాపల్లి

తుమ్మపాల మాజీ సర్పంచ్, అన్నపూర్ణ పిఎసిఎస్ మాజీ అధ్యక్షులు కర్రి వెంకట సన్యాసినాయుడు (బాబీ) జన్మదిన వేడుకలు శుక్రవారం రాత్రి బంగారు రాజు కల్యాణ మండపంలో రాజకీయ నాయకులు, అభిమానులు మధ్య ఘనంగా నిర్వహించారు. మాజీ మంత్రి గంటా శ్రీనివాసరావు, మాజీ ఎమ్మెల్సీ బుద్ధ నాగ జగదీశ్వరరావు, మాజీ శాసనసభ్యులు పీలా గోవింద సత్యనారాయణ కేక్ కట్ చేసి బాబీకి తినిపించారు. టిడిపి కార్యకర్తలు, అభిమానులు, శ్రేయోభిలాషులు బాబీకి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. పూలదండలు శాలువాలతో ముంచెత్తారు. సందర్భంగా వక్తలు మాట్లాడుతూ బాబీ రాజకీయాల్లో నిస్వార్థంగా నిబద్ధతతో అంచెలంచెలుగా ఎదిగిన నాయకుడనిచ పేర్కొన్నారు. తనను నమ్ముకున్న వారికి ఎప్పుడు అండగా ఉంటూ నిస్వార్థంగా సేవలు అందిస్తూ ప్రజల మన్ననలు పొందగలిగాడని పేర్కొన్నారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు కార్యకర్తలు శ్రేయోభిలాషులు అభిమానులు పాల్గొన్నారు.

బాబీని సత్కరిస్తున్న గంటా శ్రీనివాసరావు, నాగజగదీష్, పీలా

ఆకట్టుకున్న సురభి నాటకాలు

ప్రజాశక్తి-మాడుగుల

మోదకొండమ్మ పండగ సందర్భంగా మాడుగులలో శుక్రవారం నుండి సురభి నాటకాలు ప్రారంభం అయ్యాయి. గురువారం వరకు ఆహ్వాన పరిషత్ నాటికలు ప్రదర్శించగా శుక్రవారం నుండి సురభి నాటకాలు మొదలయ్యాయి. విజయ భారతి నాట్యమండలి (హైదరాబాద్) ఉపేంద్ర బృందం చే మొదటి రోజు శ్రీకృష్ణ లీలలు నాటకం ప్రదర్శించారు. ఖాళీయ మర్దనం, బాలకృష్ణుడు నోటిలో విశ్వం తదితర సన్నివేశాలు ఆసక్తిగా ఉన్నాయి. సినిమా సెట్టింగులు మాదిరిగా స్టేజిపై ప్రదర్శన ఆకట్టుకుంది. పలు గ్రామాల నుండి ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. తొలుత నాటకాలను జ్యోతి వెలిగించి ఆలయ కమిటీ చైర్మన్ పుప్పాల అప్పలరాజు సభ్యులు దంగేటి సూర్యారావు, పైడి నాయుడు, శ్రీనాథ్ శ్రీనివాసరావు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో మీనా కుమారి, సర్పంచ్ ఎడ్ల కళావతి, ఎస్సై దామోదర్ నాయుడు, బొమ్మి శెట్టి శ్రీనివాసరావు, ఢిల్లీ నానాజీ తదితరులు పాల్గొన్నారు.

శ్రీకృష్ణ లీలలు నాటకంలోని ఓ సన్నివేశం

జగనన్న కాలనీల్లో గృహ నిర్మాణాల పరిశీలన

ప్రజాశక్తి -బుచ్చయ్యపేట

మండలంలో రాజాంలోని జగనన్న కాలనీలో గృహ నిర్మాణాలను జిల్లా గ్రామ పంచాయతీ అధికారి శిరీషా రాణి, శనివారం స్థానిక ఎంపీడీవో సువర్ణ రాజుతో కలిసి పరిశీలించారు. రాజాంలో 104 లేఅవుట్లకు గాను 53 ఇళ్ళ పూర్తయినట్లు, మిగిలిన ఇళ్ళ నిర్మాణ దశలో ఉన్నట్లు ఎంపీడీఓ సువర్ణ రాజు డిపిఓకు వివరించారు. లేఅవుట్‌లో మౌలిక సదుపాయాలను ఆమె పరిశీలించారు. అనంతరం స్థానిక అంగనవాడీ కేంద్రాన్ని సందర్శించారు. ఆహారంలో నాణ్యతను పాటించాలని అంగన్వాడీ వర్కర్లను అదేశించారు. సబ్ సెంటర్‌ను సందర్శించి సిబ్బంది హాజరును పరిశీలించారు. చెత్త సంపద తయారీ కేంద్రాన్ని సందర్శించారు. మండలంలో ఇప్పటివరకు నమోదైన స్పందన ఫిర్యాదులను స్వయంగా ఆమె అధికారులతో కలిసి పరిశీలించి సమస్యలను పరిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఈఓపిఆర్‌డి విజయలక్ష్మి, స్థానిక పంచాయతీ కార్యదర్శి ఏ.శ్రీనివాసరావు, హౌసింగ్ ఏఈ గోపీనాథ్ పాల్గొన్నారు.

కశింకోట : మండలంలోని కన్నూరుపాలెం గ్రామంలో ఇళ్ల నిర్మాణాలను శనివారం మండల ప్రత్యేక అధికారి రోజారాణి పరిశీలించారు. ఇళ్ల నిర్మాణం వేగవంతం చేయాలని లబ్ధిదారులకు సూచించారు. సబ్ సెంటర్, అంగన్వాడీ కేంద్రాల్లో తనిఖీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సూపరింటెండెంట్ ఖాన్, ఎపిఓ శివ, హౌసింగ్ ఏఈ శ్రీనివాసరావు, మండల సమాఖ్య ఎపిఓ ఎమ్ శ్రీనివాసరావు, గ్రామ కార్యదర్శి సత్యారావు పాల్గొన్నారు.

కన్నూరుపాలెంలో ఇళ్ల నిర్మాణాన్ని పరిశీలిస్తున్న రోజారాణి

రైల్వే మంత్రి రాజీనామా చేయాలి

ప్రజాశక్తి-చోడవరం : ఒడిశా రాష్ట్రం బాలాసోర్ వద్ద జరిగిన రైలు ప్రమాదం అత్యంత విషాదకర సంఘటనని, ఈ ప్రమాదానికి నైతిక బాధ్యత వహిస్తూ రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ తక్షణమే రాజీనామా రాజీనామా చేయాలని ఆంధ్రప్రదేశ్ రైతు కూలీ సంఘం జిల్లా కార్యదర్శి కోన మోహన్‌రావు శనివారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. ప్రైవేటీకరణపై మొగ్గు చూపుతున్న కేంద్ర ప్రభుత్వం రైల్వేలో సిబ్బందిని తగ్గించి ప్రమాదాలకు కారణమవుతుందన్నారు. అత్యంత టెక్నాలజీ కలిగిన వందే భారత్, వేగవంతమైన బుల్లెట్ ట్రైన్లను రూపొందిస్తున్నామని ప్రభుత్వాలు చెబుతున్న కాలంలో కూడా ఇంతటి ఘోర రైలు ప్రమాదాలు చోటుచేసుకోవడం దారుణమన్నారు. మృతుల కుటుంబాలకు తగిన నష్టపరిహారం చెల్లించాలని, క్షతగాత్రులకు పూర్తి వైద్యం అందించాలని, ఉపాధి అవకాశాలు చూపాలని డిమాండ్ చేశారు. రైల్వేకు బడ్జెట్ కేటాయింపులు తగ్గడం వల్లనే ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయని విమర్శించారు.

రాష్ట్రంలో ఫ్యాక్షనిస్టు పాలన

ప్రజాశక్తి-అనకాపల్లి

రాష్ట్రంలో వైఎస్.జగన్మోహన్‌రెడ్డి నాయకత్వంలో ఫ్యాక్షనిస్టు పాలన సాగుతోందని తెలుగుదేశం పార్టీ అనకాపల్లి జిల్లా అధ్యక్షులు బుద్ధ నాగ జగదీశ్వరరావు విమర్శించారు. శనివారం ఆయన స్థానిక విలేకర్లతో మాట్లాడుతూ అసమర్థత, అరాచక, అవినీతి, విధ్వంస పరిపాలనతో రాష్ట్రాన్ని పెను సంక్షోభంలోకి నెట్టివేశారని ఆరోపించారు. సంక్షేమ పథకాల ద్వారా ప్రజల ఖాతాల్లో రూ.1లక్షా 90వేల కోట్లు వేసినట్లు గొప్పలు చెప్పుకుంటున్నారని, మరి ఆస్తి పన్ను నుంచి చెత్త పన్ను వరకు, విద్యుత్ ఛార్జీల నుంచి ఆర్టీసీ ఛార్జీల వరకు, పెట్రోల్ డీజిల్ ధరలు పెంచి నిత్యవసర వస్తువుల ధరలు అన్నింటి ధరలు పెంచి ప్రజలపై 90 వేల కోట్లు మేరకు పన్నులు వేసి దోపిడీ చేసినందుకు ఏం సమాధానం చెబుతారని ప్రశ్నించారు. రూ.10 లక్షల కోట్లకు పైగా అప్పులు చేసి ఒక్క ప్రాజెక్ట్ అయిన పూర్తి చేశారా? ఒక్క ఎకరం భూమికి సాగునీరు తెచ్చారా? అని ప్రశ్నించారు. పారిశ్రామిక, వ్యవసాయం, సాగునీటి రంగాలను పూర్తిగా నిర్వీర్యం చేశారన్నారు. ప్రజాస్వామ్యాన్ని, రాజ్యాంగాన్ని, కాలరాస్తూ చీకటి జీవోల ద్వారా భావ ప్రకటన స్వేచ్ఛను, పౌర హక్కులను ఉక్కు పాదంతో అణచివేస్తున్నారని ఆరోపించారు. సమావేశంలో టిడిపి నాయకులు ధూళి రంగనాయకులు, భీమరశెట్టి శ్రీనివాసరావు పాల్గొన్నారు.

పాడి రైతులకు హెరిటేజ్ ఆర్థిక సాయం

ప్రజాశక్తి-అచ్యుతాపురం

మండలంలోని దుప్పుతురు గ్రామానికి చెందిన చిట్టి చిరంజీవికి చెందిన రెండు ఆవులు మృతి చెందడంతో హెరిటేజ్ డెయిరీ మంజూరు చేసిన రూ.30 వేలును శనివారం ఆ డెయిరీ మేనేజర్ కె శేషు చేతుల మీదుగా ఆర్థిక సహాయం అందజేశారు. రైతులకు పశుదాన పంపిణీ చేశారు. ఈ సందర్భంగా శేషు మాట్లాడుతూ చిరంజీవికి చెందిన రెండు పాడి ఆవులు అకాలంగా ఇటీవల మృతి చెందాయని తెలిపారు. పాడి పశువుల బీమా పథకంలో భాగంగా రూ.30వేలు ఆర్థిక సహాయం అందించినట్లు తెలిపారు. హెరిటేజ్ డెయిరీకి పాలు సరఫరా చేసే రైతులకు ప్రమాద బీమా, సహజ బీమా వంటి సదుపాయాలు కల్పించినట్లు చెప్పారు. పాడి పశువులకు కృత్రిమ గర్భధారణ, వ్యాక్సిన్ రాయితీపై చేయబడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో శెట్టి కాసుబాబు, శెట్టి శంకర్రావు, దేశంశెట్టి తాతయ్యలు, దేశంశెట్టి సోమరాజు, శెట్టి చిన్న కాసుబాబు, శెట్టి నాని అప్పారావు, దూది అప్పారావు, శెట్టి చంద్రరావు, దేశంశెట్టి రమేష్, శెట్టి సూరిబాబు, దూది నానాజీ, శెట్టి రాంబాబు, శెట్టి నరసింహారావు పాల్గొన్నారు.

ఆర్థిక సాయం అందజేస్తున్న హెరిటేజ్ మేనేజర్ శేషు

మజ్జిగ పంపిణీ చేస్తున్న జనసేన నాయకులు

ఉపాధి కూలీలకు జనసేన మజ్జిగ పంపిణీ

ప్రజాశక్తి-కె.కోటపాడు

మండలంలోని 32 పంచాయతీలలో ఉపాధి హామీ పనులు చేస్తున్న కూలీలకు ఉచితంగా మజ్జిగ పంపిణీ చేస్తున్నట్లు జనసేన పార్టీ కె.కోటపాడు మండల నాయకులు కుంచా అంజిబాబు తెలిపారు. శనివారం చౌడువాడ పంచాయతీలో చెరువు దగ్గర పని చేస్తున్న సుమారు 400 మంది ఉపాధి హామీ కూలీలకు మజ్జిగ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జనసేన నాయకులను పలువురు అభినందించారు. ఈ కార్యక్రమంలో చౌడువాడ జనసేన నాయకులు నాగులపల్లి మహేష్, గాడి అంజి, కోమార అర్జున్‌రావు, గంగుమల్ల అంజి, పచ్చికోర పవన్ కుమార్, కుంచా నారిబాబు, చౌడువాడ జనసేన నాయకులు పాల్గొన్నారు.

డివిఎంసి సభ్యులకు చట్టాలపై అవగాహన

ప్రజాశక్తి-అనకాపల్లి

కలెక్టర్ ఆదేశాల మేరకు ఎస్పీ ఆధ్వర్యంలో ఎస్పీ ఆఫీసులో జిల్లా విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులకు శనివారం చట్టాలపై అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. ఎస్సీ ఎస్టీ సెల్ డిఎస్పి పోతిరెడ్డి శ్రీనివాస్ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. రేబాక మధుబాబు అడిగిన ప్రశ్నలకు ఎస్సీ ఎస్టీ కేసులపై, చట్టాలపై పోలీస్ డిపార్ట్మెంట్లో ఎస్‌హెచ్‌ఓ దగ్గర నుంచి ఏ విధంగా కేసులు నమోదు చేయాలి, చట్టపరమైన చర్యలు ఏ విధంగా తీసుకుంటారు? కేస్ కట్టిన తర్వాత ఇన్వెస్టిగేషన్ ఏ విధంగా చేస్తారు? కేసు రీకాల్ ఏ విధంగా చేయాలి? వంటి అంశాలపై పూర్తిగా వివరించారు. ఎస్పీ మాట్లాడుతూ జిల్లా పోలీసు యంత్రాంగం అంతా కేసులపై పూర్తిగా మీకు సహాయ సహకారాలు అందిస్తారని, అలాగే ఎక్కడైనా చట్టాలపై తప్పుడు కేసులపై పౌర హక్కుల దినోత్సవం సందర్భంగా ప్రజల్లో చైతన్యం కలిగించాలని కోరారు. ఈ కార్యక్రమంలో డిస్ట్రిక్ట్ విజిలెన్స్ అండ్ మోనిటరింగ్ కమిటీ సభ్యులు రేబాక మధుబాబు, బొడ్డేడ అప్పారావు (ఎన్జీవో), జే తరుణ్(ఎన్జీవో), మరియమ్మ పాల్గొన్నారు.

విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ ప్రారంభం

ప్రజాశక్తి-అనకాపల్లి

జీవీఎంసీ అనకాపల్లి జోన్ 82వ వార్డు నర్సింగరావుపేటలో కొత్తగా ఏర్పాటు చేసిన విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్‌ను ఆ వార్డు కార్పొరేటర్ మందపాటి సునీత, జానకిరామరాజు శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వేసవి తీవ్రతను దృష్టిలో పెట్టుకొని ఎటువంటి విద్యుత్ కోతలు, లోఓల్టేజ్ సమస్యలు లేకుండా నాణ్యమైన విద్యుత్‌ను నిరంతరం సరఫరా అయ్యేలా మంత్రి గుడివాడ అమర్నాథ్ కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. 82వ వార్డు పరిధిలోని విజయ రామరాజుపేట, అంజయ్య కాలనీ, గాంధీనగరం, పాత ఇనుప సామాన్ల వీధి, రామాలయం వీధుల్లో కొత్త ట్రాన్స్‌ఫార్మర్లు ఏర్పాటు చేశామన్నారు. వైసిపి పట్టణ అధ్యక్షులు మందపాటి జానకి రామరాజు మాట్లాడుతూ అనకాపల్లి పట్టణంలో ఇప్పటికే 19 ట్రాన్స్‌ఫార్మర్ల స్థాయిని పెంచడం జరిగిందన్నారు. తీవ్రమైన వేసవి లోనూ అనకాపల్లి పట్టణంలో నాణ్యమైన విద్యుత్ సరపరాకు నిరంతరం కృషి చేస్తున్న విద్యుత్ శాఖ అధికారులు, సిబ్బందికి ఆయన అభినందనలు తెలిపారు. విద్యుత్ శాఖ ఏఈ ఎం.శ్రీనివాసరావు, లైన్ ఇన్‌స్పెక్టర్ పేరపు రాంబాబు, కుమార్, వైసిపి నాయకులు చింతా రాంజీ, కోన ఉమా, బల్రెడ్డి నూక రాజు, ఈదలపాక శివ, డొంక సత్తిబాబు, పైన నాగేశ్వరరావు, పేలూరి కళ్యాణ్, సతీష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ట్రాన్స్‌ఫార్మర్‌ను ప్రారంభిస్తున్న కార్పొరేటర్ మందపాటి సునీత

చెర్లోపల్లి ల్యాండ్ పూలింగ్ రైతులకు

అభివృద్ధి చేసిన ప్లాట్లు అప్పగించాలి

విశాఖ కలెక్టర్‌కు దాడి వీరభద్రరావు, బాధిత రైతుల వినతి

ప్రజాశక్తి-అనకాపల్లి

విశాఖ జిల్లా కలెక్టర్‌తో మాట్లాడుతున్న దాడి వీరభద్రరావు తదితరులు

అనకాపల్లి చెర్లోపలి ల్యాండ్ పూలింగ్ పూర్తి చేయడానికి చర్యలు తీసుకొని రైతులకు అభివృద్ధి చేసిన ప్లాట్లను అప్పగించాలని అనకాపల్లి వ్యవసాయదార్ల సంఘం అధ్యక్షులు, మాజీ మంత్రి, వైసిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దాడి వీరభద్రరావు విశాఖపట్నం జిల్లా కలెక్టర్ డాక్టర్ మల్లికార్జునకు విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు రైతులతో శనివారం కలెక్టర్‌ను కలిసి సమస్యను విన్నవించారు. రైతులు విఎంఆర్‌డిఎ వారికి 2007 నుండి జిపిఎ రిజిస్ట్రేషన్లు చేసి 61:39 శాతంపై అప్పగించి ఉన్నారని, రైతులకు అగ్రిమెంట్ ప్రకారం ఎకరాకు 1800 గజాలు చొప్పున అభివృద్ధి చేసిన ప్లాట్లు అందించవలసి ఉందని పేర్కొన్నారు. 55 ఎకరాల ల్యాండ్ పూలింగ్ భూముల్లో సుమారు రూ.కోటి 76 లక్షలతో రోడ్డు, కాలువలు నిర్మాణం చేశారని, కానీ లేఅవుట్ మాత్రం పూర్తిస్థాయిలో పూర్తి చేయలేదని పేర్కొన్నారు. దీనికి కలెక్టర్ బదులిస్తూ ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఆ రోజుల్లో సెంటుకి 18 గజాలు చొప్పున ఒప్పుకున్నప్పటికీ ఇప్పటి ప్రభుత్వ నియమ నిబంధనల ప్రకారం సెంటుకు 18 గజాలు కాకుండా, రైతులు తమ వాటాను తగ్గించుకోవాలని కోరారు. 16 ఏళ్ల నుండి ఆ భూముల్లో పంటలు వేయనీయక పోవడంతో రాబడి లేక తాము నష్టపోయామని, నాటి భూమి విలువకు, నేటి విలువకు వ్యత్యాసం ఉన్నందువల్ల సెంటుకు 18 గజాలు కాకుండా హెచ్చుగా ఇప్పించాలని రైతులు అభ్యర్థించారు. చివరికి రైతులకు నష్టం లేకుండా వారు కోరిన పాత ఒప్పందం ప్రకారం ప్లాట్లు ఇవ్వడానికి కలెక్టర్ అంగీకరించారు. త్వరలోనే ల్యాండ్ పూలింగ్ చర్యలను మొదలుపెట్టి అందజేస్తామన్నారు. మిగిలిన రైతుల భూములను కూడా వుడాకు జీపీఏ చేయించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జీవీఎంసీ 80వ వార్డు వైసిపి కన్వీనర్ కొణతాల భాస్కరరావు, విల్లూరి రాము, బుద్ధ రమణాజీ, కర్రి దివాకర్ రావు, భీశెట్టి కృష్ణ అప్పారావు, కాండ్రేగుల విశ్వేశ్వరరావు, కొణతాల భాస్కరరావు, కాండ్రేగుల సూరిఅప్పారావు, కాండ్రేగుల నూకరాజు, టి.జనార్ధనరావు, రైతులు పాల్గొన్నారు.

మండల స్థాయి భాష, గణిత ప్రదర్శన

భాష, గణిత ప్రదర్శనను తిలకిస్తున్న ఎంఇఒ అప్పలరాజు తదితరులు

ప్రజాశక్తి-సబ్బవరం

మండలంలోని వంగలి మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలలో జి-20 జన్ భాగీదరి (టిఎల్‌ఎం)లో భాగంగా మండల స్థాయి భాష, గణిత ప్రదర్శన శనివారం ఏర్పాటు చేశారు. ఇందులో పాల్గొన్న ఎంఇఒ ఎస్.అప్పలరాజు మాట్లాడుతూ విద్యార్థులలో దాగివున్న ప్రతిభను వెలికతీసేందుకు భాష, గణిత మేళాలు దోహదపడతాయని తెలిపారు. ఇందులో ప్రతిభ కనబరిచిన విద్యార్థులు ఈ నెల 6న జరిగే జిల్లా స్థాయి ప్రదర్శనలో పాల్గొంటారని చెప్పారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్‌ఎం కెఎహెచ్.ప్రభాకరరావు, పేరెంట్స్ కమిటీ చైర్మన్ లగిశెట్టి దేముడు బాబు, ఉపసర్పంచ్ గొర్లే అప్పలనాయుడు, గ్రామపెద్దలు ఆకుల గణేష్, గవరరాజు, ముదపాక శంకరరావు, పొట్నూరి అప్పారావు, ఉపాధ్యాయులు, అంగన్‌వాడీ టీచర్లు, సిఆర్‌పిలు, విద్యార్థులు పాల్గొన్నారు.

అనకాపల్లి : కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జన్ భాగీదరి కార్యక్రమం ద్వారా పిల్లల్లో అభ్యాసన, సహ పాఠ్యాంశాలపై నైపుణ్యాభివృద్ధి పెంపొందుతుందని కొత్త తలారివాని పాలెం ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు రెడ్డి నారాయణరావు అన్నారు. ఇందులో భాగంగా శనివారం తల్లిదండ్రులు, విద్యార్థులతో ప్రమాణం చేయించారు. అనంతరం విద్యార్థులు, తల్లిదండ్రులు వేసిన రంగురంగుల చిత్రలేఖన ప్రదర్శన నిర్వహించారు.

ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి

ప్రజాశక్తి- సబ్బవరం

రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రతి ఒక్కరు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని స్థానిక సిఐ పి.రంగనాథం అన్నారు. మండలంలోని సబ్బవరం-పెందుర్తి హైవేలో చిన్నయ్య పాలెం సంత వద్ద శనివారం ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రోడ్డు దాటడానికి హైవే ఇనుప రైలింగ్‌ను తొలగించరాదని, అండర్ పాస్ వంతెనలు వినియోగించాలని సూచించారు. మండలంలో ఎక్కడైనా అక్రమంగా మందుగుండు తయారీ, బెల్ట్ షాపుల నిర్వహణ, జూదం, కోడిపందాలు ఆడటం, గంజాయి రవాణా వంటి సంఘటనలు జరిగితే తమకు వెంటనే సమాచారం ఇవ్వాలని కోరారు.

ఆంగ్లంలో పట్టు సాధించాలి

ప్రజాశక్తి-అచ్యుతాపురం

తెలుగుతోపాటు ఆంగ్లంలో పట్టు సాధించాలని కైట్స్ కళాశాల అధ్యాపకులు గౌసి అన్నారు. వేసవి విజ్ఞాన శిబిరంలో సందర్భంగా అచ్యుతాపురం శాఖ గ్రంధాలయంలో శనివారం 27వ రోజు ఆంగ్లంపై ఏర్పాటు చేసిన శిక్షణలో ఆయన వివరించారు. ఆంగ్లంపై చిన్నప్పటి నుంచి దృష్టి సారించాలని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో కైట్స్ కళాశాల విద్యార్థులు, గ్రంథాలయ అధికారి దొడ్డి కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

ప్రేమ సమాజానికి వితరణ

ప్రజాశక్తి-అచ్చుతాపురం

మండలంలోని పూడిమడక గ్రామానికి చెందిన మైలపల్లి అప్పన్న జ్ఞాపకార్థం ఆయన కుమారుడు సూర్య నర్సింగరావు శనివారం ఎలమంచిలి ప్రేమ సమాజానికి నిత్యవసర సరుకులు దుస్తులు అందజేశారు. 10 లెడ్ బల్బులు, ఒక నూనె డబ్బా, రెండు పావు బస్తాలు బియ్యం, మహిళలకు ఆరు కాటన్ చీరలు, వృద్ధులకు 6 నైటీలు, బాలికలకు మూడు డ్రెస్సులు, అబ్బాయిలకు 10 టీ షర్టులు అందజేశారు.

చిన్నారులతో మాట్లాడుతున్న ఎంపిపి సూరిబాబబు

అంగన్‌వాడీ కేంద్రంలో తనిఖీలు

ప్రజాశక్తి- అనకాపల్లి

మండలంలోని మామిడిపాలెం అంగన్వాడీ కేంద్రం-ఒకటిని ఏసీడీపీఓతో కలసి ఎంపిపి గొర్లి సూరిబాబు శనివారం తనిఖీలు నిర్వహించారు. రికార్డులు తనిఖీ చేసి సంతృప్తి వ్యక్తం చేశారు. గర్భిణులు, బాలింతలతో మాట్లాడి ప్రభుత్వం ఇచ్చేవన్నీ సక్రమంగా అందుతున్నాయా లేదా అని ఆరా తీశారు. పిల్లలు, బాలింతలు, గర్భిణులతో కలిసి భోజనం రుచి చూసి సంతృప్తి వ్యక్తపరిచారు. చిన్నపిల్లలతో ముచ్చటించి వాళ్లతో గేయాలు పాడించి వాళ్ళు నేర్చుకున్న వాటిని అడిగి తెలుసుకున్నారు. ఇప్పటివరకు చూసిన అంగన్వాడీ కేంద్రాల్లో ఇది మంచిగా ఉందని, మిగతా కేంద్రాలు దీనిని ఆదర్శంగా తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎసిడిపిఒ శశికళ, ఎంపీటీసీ బంధం అప్పలనాయుడు, వైసిపి గ్రామ అధ్యక్షులు సేనాపతి హరికృష్ణ, పంచాయతీ కార్యదర్శి లక్ష్మీదేవి, గ్రామ సచివాలయ వెల్ఫేర్ అసిస్టెంట్ ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

రావాలమ్మ ఆలయ పునర్నిర్మాణ పనులు ప్రారంభం

ప్రజాశక్తి-సబ్బవరం

మండలంలోని మల్లునాయుడు పాలెంలో గ్రామదేవత రావాలమ్మ అమ్మవారి ఆలయం పునర్నిర్మాణ కార్యక్రమాలు శనివారం ప్రారంభమాయ్యాయి. ప్రధాన అర్చకులు ఆరాధ్యుల సీతారామశాస్త్రి ఆధ్వర్యంలో ఆలయ విసర్జన కార్యక్రమం నిర్వహించారు. గ్రామ సర్పంచ్ బోను దేముడమ్మ గంగునాయుడు దంపతులు, గండి దేముడు పైడితల్లమ్మ, జైది గణేష్, దేవి దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవారిని తాత్కాలిక ఆలయంలోకి తరలించారు. ఈ కార్యక్రమంలో ఎమ్‌పిటిసి గొర్లి కనకరాజు, మాజీ సర్పంచ్ కొటాన సత్యవతి, గండివారి కుటుంబ సభ్యులు, గ్రామపెద్దలు రొంగలి కృష్ణ, ఎమ్ దాసుబాబు, గండి పెంటయ్య, జి.దేముడు, పైల శ్రీరాములు, ఆర్ ఈశ్వరుడు, జి అప్పలనాయుడు, ఎన్నేటి రమణ, ఎస్ కనకరాజు తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా ధ్వజస్తంభ ప్రతిష్టాపన

ప్రజాశక్తి- అనకాపల్లి

మండలంలోని రాజుపాలెం శ్రీసూర్యనారాయణ స్వామి ఆలయంలో శ్రీమహాలక్ష్మి సమేత వైకుంఠ నారాయణ విగ్రహ ఆవిష్కరణ, శ్రీవెంకటేశ్వర లక్ష్మీనారాయణ సమేత ధ్వజస్తంభ ప్రతిష్టాపన కార్యక్రమం శనివారం వైభవంగా నిర్వహించారు. ఇందులో పాల్గొన్న చిన్న జీయర్ స్వామి వద్ద రాష్ట్ర పరిశ్రమ శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్, ఎంపీపీ గొర్లి సూరిబాబు ఆశీర్వచనం తీసుకున్నారు. విగ్రహ తయారు చేసిన శిల్పి పరమేష్, రమేష్, గోపిలను ఘనంగా సత్కరించారు. ఆలయ చైర్మన్ కొణతాల బాబురావును బంగారు కంకణంతో చిన్న జీయర్ సత్కరించారు. అనంతరం అన్న సమారాధన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ప్రధాన అర్చకులు దొడ్డిపట్ల కళ్యాణ్ కుమార్ ఆచారి, కమిటీ కార్యదర్శి గొల్లవిల్లి రామకోటేశ్వరరావు, కోశాధికారి గొల్లవిల్లి రామకృష్ణ ప్రసాద్, గొల్లబిల్లి నర్సింగరావు, బండారు వెంకటరమణ, గొల్లవిల్లి చిరంజీవి, గొల్లవిల్లి రామకోటి, గోపిశెట్టి వరహాలు పాల్గొన్నారు.

అంగన్‌వాడీ పోస్టుల భర్తీకి నోటిఫికేషన్

ప్రజాశక్తి-అనకాపల్లి

జిల్లాలోని అనకాపల్లి, నర్సీపట్నం రెవెన్యూ డివిజన్ల పరిధిలో ఖాళీగా ఉన్న అంగన్వాడీ వర్కర్, మినీ వర్కర్, ఆయా పోస్టుల భర్తీకి ప్రకటన వెలువడింది. రూల్ ఆఫ్ రిజర్వేషన్, కమ్యూనల్ రోస్టర్ రిజిస్టర్ అనుసరించి పోస్టుల భర్తీ జరుగుతుందని జిల్లా స్త్రీ శిశు అభివృద్ధి సాధికారత అధికారి శనివారం ఒక ప్రకటనలు తెలిపారు. ఆయా పోస్టులకు పారామీటర్స్‌ను అనుసరించి వెయిటేజి మార్కులు ఇవ్వడం జరుగుతుందన్నారు. అనకాపల్లి డివిజన్లో అనకాపల్లి, కె.కోటపాడు, రావికమతం, సబ్బవరం ఎలమంచిలి మండలాల్లో ఒక కార్యకర్త, 10 ఆయాలు, ఒక మినీ కార్యకర్త పోస్టులు, నర్సీపట్నం డివిజన్లో నర్సీపట్నం, నక్కపల్లి, వి మాడుగుల, గొలుగొండ మండలాల్లో ఒక కార్యకర్త, 11 ఆయాలు, ఒక మినీ కార్యకర్త పోస్టులు ఖాళీ ఉన్నాయని పేర్కొన్నారు. అర్హత గల అభ్యర్థులు ఈనెల 12వ తేదీ సాయంత్రం ఐదు గంటల లోగా తమ దరఖాస్తులను సంబంధిత శిశు అభివృద్ధి పథకపు అధికారి, ఐసిడిఎస్ ప్రాజెక్టు కార్యాలయంలో నేరుగా గాని, రిజిస్టర్ పోస్టులో గానీ అందజేయాలని కోరారు.

ప్రజల ఆర్థికాభివృద్ధికి సిఎం కృషి

అనకాపల్లి ఎంపీ సత్యవతి

ప్రజాశక్తి-గొలుగొండ:రాష్ట్ర ప్రజల ఆర్థిక స్వావలంబనే సీఎం జగన్‌మోహన్‌రెడ్డి ధ్యేయమని అనకాపల్లి ఎంపి డాక్టర్ భీశెట్టి వెంకట సత్యవతి తెలిపారు. ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకర్‌గణేష్ ఆధ్వర్యంలో శనివారం గొలుగొండ మండలం ఏఎల్‌పురం గ్రామంలో మూడో రోజు గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎంపి ముందుగా రూ.7లక్షల ఎంపి నిధులతో నిర్మించిన కమ్యూనిటీ హాల్ భవనాన్ని ఆమె ప్రారంభించారు. అనంతరం ఏఎల్‌పురం గ్రామానికి సంబంధించి ఆసరా మూడో విడత రూ.కోటి 50లక్షల 6వేల చెక్కును మహిళలకు అందజేశారు. ఈ సందర్భంగా ఎంపి, ఎమ్మెల్యేలు మాట్లాడుతూ, రాజకీయాలు, పార్టీలు చూడకుండా అర్హులందరికి సంక్షేమ పథకాలు అందజేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో నర్సీపట్నం మార్కెట్ కమిటీ చైర్మన్ సిహెచ్.భాస్కర్‌నాయుడు, జెడ్పీటీసీ సుర్ల గిరిబాబు, ఎంపిపి గజ్జలపు మణికుమారి, మండల పార్టీ అధ్యక్షులు లెక్కల సత్యనారాయణ, స్థానిక సర్పంచ్, జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు లోచల సుజాత, స్థానిక ఎంపిటిసి బుల్లి ప్రసాద్, కృష్ణ, మండల యూత్ అధ్యక్షులు రామకృష్ణనాయుడు, మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు పెదపూడి శివ, చోద్యం పిఏసిఎస్ అధ్యక్షులు కిలపర్తి పెద్దిరాజు, ఏఎంసి చైర్మన్ కొల్లు సత్యనారాయణ, పలువురు సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, పార్టీ నాయకులు, పీఆర్ డిఈ ప్రసాదరావు, ఎంపిడిఓ డేవిడ్‌రాజు, ఆర్‌డబ్ల్యూఎస్ జేఈ సుదీప్న, వెలుగు ఏపిఎం మంగ పాల్గొన్నారు.

కమ్యూనిటీ భవనాన్ని ప్రారంభిస్తున్న ఎంపి సత్యవతి, ఎమ్మెల్యే గణేష్



నగదు పంపిణీ చేస్తున్న దృశ్యం

రైతులకు రుణాల పంపిణీ

ప్రజాశక్తి-మాడుగుల: సకాలంలో రుణం చెల్లించి వడ్డీ రాయితీ పొందాలని మాడుగుల పిఏసిఎస్ అధ్యక్షులు పెరుమాళ్ల వెంకటరావు కోరారు. 2020-21 సంవత్సరాలకు గాను 389 మంది రైతులకు 8 లక్షల 73 వేల 300 మంజూరు కాగా శనివారం సహకార సంఘ భవనం వద్ద రైతులకు నగదు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రుణం పొందిన రైతులు సంఘానికి సమయానికి తిరిగి చెల్లిస్తే రాయితీ పొందవచ్చునని అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఎడ్ల కళావతి, శ్రీనాథ్ శ్రీనివాసరావు, కుక్కర మహేశ్వరి, బొమ్మిశెట్టి శ్రీనివాసరావు, కార్యదర్శి ఈశ్వరరావు పాల్గొన్నారు.

పశు నష్ట పరిహారం విడుదల

ప్రజాశక్తి-మాడుగుల:వైఎస్ఆర్ పశు నష్ట పరిహారం నగదు విడుదల అయినట్లు పశుసంవర్ధక శాఖ సహాయ సంచాలకులు చిట్టినాయుడు తెలిపారు. 2020 జూన్ నుండి 2021 జూన్ వరకు ఈ మధ్యకాలంలో మరణించిన పశువులకు 20 లక్షల 10 వేలు ఉమ్మడి జిల్లా సంయుక్త సంచాలకులు కార్యాలయం నుండి నగదు 70 మంది పాడి రైతుల ఖాతాలకు జమ అయ్యాయని తెలిపారు. 2021 జూలై నుండి అక్టోబర్ నెలలో మరణించిన పశువులకు సైతం త్వరలో నగదు విడుదల కానుందని తెలిపారు.

సమస్యలు తెలుసుకుంటున్న ఎమ్మెల్యే

ఇంటి స్థలాలకు వినతి

ప్రజాశక్తి-కోటవురట్ల:మండలంలోని రామన్న పాలెం గ్రామంలో శనివారం జరిగిన గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో పాల్గొన్న స్థానిక ఎమ్మెల్యే గొల్ల బాబూరావుకు కాలనీ ఇళ్ల స్థలాల మంజూరుకు గ్రామస్తులు వేడుకున్నారు.కాలనీ లేఅవుట్ వద్ద నీటి వసతి, విద్యుత్ సౌకర్యం కల్పించాలని లబ్ధిదారులు మొరపెట్టుకున్నారు. అనంతరం గ్రామంలో పర్యటించి ప్రజా సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం అందజేస్తున్న సంక్షేమ పథకాలపై ఆరా తీశారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి అరుణశ్రీ, వైస్ ఎంపీపీ దత్తుడు రాజు, ఎంపీడీవో చంద్రశేఖర్, తహసీల్దారు జానకమ్మ, స్థానిక సర్పంచ్ చినఅప్పన్న, సర్పంచ్ ఎంపీటీసీలు పాల్గొన్నారు.

ఎండతో నిర్మానుష్యంగా ఉన్న రోడ్డు

వింత వాతావరణం

ప్రజాశక్తి-కోటవురట్ల:మండలంలో శనివారం వింత వాతావరణం నెలకొంది. ఉదయం సమయం లో దట్టంగా మంచు కురియగా, మధ్యాహ్నం నుండి యధావిధిగా భానుడు తన విశ్వరూపాన్ని చూపాడు. ఎండ వేడిమితో పాటు ఉక్కపోతతో ప్రజలు అల్లాడిపోయారు.మంచు కురిసిన వేళలో కూడా ఉక్కపోత యధావిధిగా ఉండడంతో మండల వాసులు అవస్థలు పడ్డారు.

జనసేన నేతల పర్యటన

ప్రజాశక్తి- నర్సీపట్నం టౌన్:వైసిపి నాయకులు దోచుకోవడం... దాచుకోవడమే పనిగా పెట్టు కున్నారని జనసేన పార్టీ నర్సీపట్నం నియోజకవర్గ ఇన్చార్జ్ రాజాన వీర సూర్యచంద్ర ఆరోపించారు. శనివారం జనం కోసం జనసేన కార్యక్రమాన్ని వేములపూడి గ్రామంలో నిర్వహించారు.ఈ సందర్భంగా సూర్యచంద్ర మాట్లాడుతూ, వేములపూడి నుంచి అన్నవరం వెళ్లే రహదారి శిథిలావస్థకు చేరుకుందని, కల్వర్టు కూడా కూలి పోయే స్థితిలో ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ నేతలు పాల్గొన్నారు.

మట్టి తవ్వకాలు నిలుపుదల చేయాలి

ఒడ్డిమెట్ట వద్ద గ్రామస్తుల ఆందోళన

ప్రజాశక్తి-నక్కపల్లి:మండలంలోని దేవవరం పరిధిలో ఆవ చెరువులో మట్టి తవ్వకాలను నిలుపుదల చేయాలని ఏపీ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.అప్పలరాజు, కాంగ్రెస్ పార్టీ నాయకులు బి.ఏసు డిమాండ్ చేశారు. శనివారం గ్రామస్తులు, రైతుల ఆధ్వర్యంలో ఒడ్డిమెట్టలో మట్టి రవాణా చేస్తున్న టిప్పర్లు ఎదురుగా ఆందోళన చేపట్టారు. మట్టి రవాణా చేస్తున్న వాహనాలను అడ్డుకున్నారు. మట్టి తవ్వకాలకు ఇరిగేషన్ డిపార్ట్మెంట్ ఇచ్చిన అనుమతులను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. మట్టి తవ్వకాలకు అనుమతులు పొందిన దానికి విరుద్ధంగా తవ్వకాలు జరుగుతున్నాయన్నారు. 3,4 రోజుల నుండి తవ్వకాలు చేస్తున్నా అధికారులు పట్టించు కోలేదన్నారు. ఈ విషయాన్ని జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్తామన్నారు. ఈ కార్యక్రమంలో రెడ్డి శివ, నరసింగరావు, వెంకట గణేష్ తదితరులు పాల్గొన్నారు .

నినాదాలు చేస్తున్న అప్పలనర్స, గ్రామస్తులు

సత్కరిస్తున్న ఎమ్మెల్యే

వాలంటీర్లకు పురస్కారాలు

ప్రజాశక్తి -కోటవురట్ల:మండల వ్యాప్తంగా ఉత్తమ సేవలు అందించిన వాలంటీర్లకు ఎమ్మెల్యే గొల్ల బాబూరావు శనివారం మండల పరిషత్ సమావేశ మందిరంలో సేవావజ్ర, సేవరత్న, సేవా మిత్ర పురస్కారాలు అందజేసి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రభుత్వం అందజేస్తున్న సంక్షేమ పథకాలను అర్హులందరికీ అందించాలన్నారు. ముందుగా శుక్రవారం రాత్రి ఒడిశా వద్ద జరిగిన ఘోర రైలు ప్రమాదంలో మరణించిన వారికి సంతాప సూచికగా రెండు నిమిషాలు మౌనం పాటించారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి ఉదయశ్రీ, వైస్ ఎంపీపీ దత్తుడు రాజు, మండల వైసీపీ అధ్యక్షుడు కిల్లాడ శ్రీనివాసరావు, బీసీ సెల్ అధ్యక్షుడు రమేష్, స్థానిక సర్పంచ్ అనిల్ కుమార్, పలు గ్రామాల సర్పంచ్, ఎంపీటీసీ సభ్యులు పాల్గొన్నారు.

నిర్మాణ పనులు వేగవంతం చేయాలి

మండల ప్రత్యేక అధికారి రామ్మోహన్‌రావు

ప్రజాశక్తి-గొలుగొండ:ప్రభుత్వ భవనాలు, జగనన్న ఇళ్ల నిర్మాణాలను వేగవంతంగా పూర్తి చేయాలని మండల ప్రత్యేక అధికారి రామ్మోహన్‌రావు ఆదేశించారు. మండలంలో శనివారం లింగంపేట సిహెచ్.నాగాపురం, కృష్ణదేవిపేట గ్రామాల్లో అభివృద్ధి కార్యక్రమాలను ఆయన పరిశీలించారు. లింగంపేటలో నిర్మిస్తున్న చెత్త నుంచి సంపద కేంద్రాన్ని పరిశీలించి నిర్మాణం త్వరగా పూర్తయ్యేటట్టు చూడాలని ఐసిడిఎస్ అధికారులను ఆదేశించారు. కృష్ణదేవిపేట సచివాలయంలో సిబ్బందితో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి నిర్మాణాలు వేగవంతంగా పూర్తి అయ్యేటట్టు అన్ని శాఖల అధికారులు సమన్వయం చేసుకుంటూ ముందుకు సాగాలని ఆయన ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఈఓపిఆర్డి రఘురాం, పంచాయతీ కార్యదర్శులు అప్పారావు, కిరణ్మయి, లింగంపేట సర్పంచ్ తోకల సంతోష్ కుమార్ పాల్గొన్నారు.

కేంద్రాన్ని పరిశీలిస్తున్న రామ్మోహన్‌రావు

ఫిర్యాదుదారులతో మాట్లాడుతున్న అధికారులు

స్పందన సమస్యల పరిష్కారం

ప్రజాశక్తి -కోటవురట్ల:స్పందన సమస్య పరిష్కారం కోసం తహసిల్దార్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన వేదికలో శనివారం మండల స్థాయి అధికారులు పలు సమస్యలు ఫిర్యాదుదారుల సమక్షంలో పరిష్కరించారు. బికె పల్లి గ్రామంలో రహదారి సమస్యపై స్పందనలో ఫిర్యాదు చేయగా ఇరువర్గాలను పిలిచి పరిష్కరించినట్లు అధికారులు తెలిపారు. రాట్నాల పాలెంలో స్థల వివాదంకు సంబంధించి ఇరు వర్గాల వారు హాజరు కాక పోవడంతో సమస్య పరిష్కారానికి వచ్చేవారం వాయిదా వేశారు.జల్లూరు స్థల వివాద సమస్యపై చర్చించారు. ఈ కార్యక్రమంలో మండలం ప్రత్యేక అధికారిని అరుణ శ్రీ, తహసిల్దార్ జానకమ్మ పాల్గొన్నారు.

సైకిల్ డేపై అవగాహన

ఎస్.రాయవరంలో అవగాహన కల్పిస్తున్న వైద్య సిబ్బంది

ప్రజాశక్తి -ఎస్.రాయవరం: మండలంలో సర్వసిద్ధి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని పలు గ్రామ సచివాలయాల్లో వరల్డ్ సైకిల్ డే సందర్భంగా అవగాహన ర్యాలీలు నిర్వహించామని మెడికల్ ఆఫీసర్లు ఎస్ఎస్‌వి శక్తిప్రియ, ఎన్.వాసంతి తెలిపారు. ఈ సందర్భంగా మెడికల్ ఆఫీసర్లు మాట్లాడుతూ, రోజు సైకిల్ తొక్కడంతో బిపి, సుగర్, థైరాయిడ్, అధిక బరువు నియంత్రణలో ఉంటాయన్నారు. ఇతర ప్రాణాంతక వ్యాధులు బారిన పడకుండా ఉండవచ్చునని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య విస్తరణ అధికారులు తంటపురెడ్డి నాగేశ్వరరావు, సత్యనారాయణ, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్లు వీణ వాహిని, డి రామలక్ష్మి, జి.కొండబాబు పాల్గొన్నారు.

అనకాపల్లి:నిత్యజీవితంలో సైకిల్ తొక్కడం ద్వారా ఆరోగ్యాన్ని పెంపొందించుకోవచ్చని తుమ్మపాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి వాణి జగదీశ్వరి అన్నారు. ప్రపంచ సైకిల్ దినోత్సవాన్ని పురస్కరించుకొని పీహెచ్సీ ఆధ్వర్యంలో తుమ్మపాల, కోడూరు తదితర గ్రామాల్లో సైకిల్ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పిహెచ్‌సి కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ డి శారద, ఎంపీహెచ్ఈఓ జై శ్రీనివాసరావు, ఏఎన్ఎంలు, ఆశాలు, సిబ్బంది పాల్గొన్నారు.

కశింకోట : కశింకోట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి ఎస్.తిరుపతిరావు ఆధ్వర్యంలో ప్రపంచ సైకిల్ దినోత్సవం సందర్భంగా శనివారం సైకిల్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి రోజూ సైకిల్ తొక్కడం వలన షుగర్, రక్తపోటు నివారించవచ్చన్నారు. వైద్యాధికారి యశోద, సిబ్బంది సత్యనారాయణ, మురళీకృష్ణ, సత్యవతి, విజయలక్ష్మి, ప్రకాష్, హనుమంతు పాల్గొన్నారు.

నాన్ షెడ్యూల్ గిరిజన గ్రామాల్లో సమస్యలను పరిష్కరించాలి

▶▶ఎపి గిరిజన సంఘం నేతలు వెంకన్న, గోవిందరావు ▶▶గిరిజన సంఘం, ఐదో షెడ్యూల్ సాధన కమిటీ జిల్లా మహాసభ

ప్రజాశక్తి-కొత్తకోట:నాన్ షెడ్యూల్ గిరిజన గ్రామాలను 5వ షెడ్యూల్లో చేర్చాలని, నర్సీపట్నం కేంద్రంగా ఐటిడిఎ ఏర్పాటు చేయాలని, గిరిజన సమస్యలపై ప్రత్యేకించి జిల్లా కలెక్టర్, ఐటీడీఏ పీవో నర్సీపట్నం కేంద్రంగా స్పందన కార్యక్రమం నిర్వహించాలని డిమాండ్ చేస్తూ రావికమతం మండల కేంద్రంలో అనకాపల్లి జిల్లా ఆంధ్రప్రదేశ్ గిరిజన సంఘం, 5వ షెడ్యూల్ సాధన కమిటీ ఆధ్వర్యంలో శనివారం మూడవ జిల్లా మహాసభలను నిర్వహించారు. ఈ సమావేశానికి స్థానిక గిరిజన సంఘం ప్రతినిధులు తోకల అప్పారావు, బూరిగ నూకరత్నం అధ్యక్షత వహించారు.ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ గిరిజన సంఘం రాష్ట్ర కార్య వర్గ సభ్యులు డి. వెంకన్న, విశాఖ ఉమ్మడి జిల్లా గౌరవ అధ్యక్షులు కె. గోవిందరావు తదితరులు మాట్లాడుతూ, నాన్ షెడ్యూల్ మండలాల్లో 9 మండలాలు, 261 గ్రామాలు ఏజెన్సీని ఆనుకొని ఉన్న గిరిజన సమస్యలపై ఐటిడిఎ సిబ్బంది, అనకాపల్లి జిల్లా కలెక్టర్ పట్టించుకోలేదన్నారు. దీంతో, జగనన్న భూ సర్వేలో గిరిజనుల పట్టా భూములో గిరిజనేతలకు పట్టాలు ఇవ్వడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. రానున్న కాలంలో గిరిజనులు ఐక్యంగా పోరాడటంతో గిరిజన సమస్యలు పరిష్కారం అవుతాయని పిలుపు నిచ్చారు. నాన్ షెడ్యూల్ ఏరియాలో గిరిజనులకు నేటికీ గిరిజనులుగా గుర్తింపు పొందలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్నికల్లో గిరిజనులను 5వ షెడ్యూల్లో చేరుస్తామని ఓట్లు వేసుకొని గెలిచిన తర్వాత ముఖం చాటేస్తున్నారన్నారు. గిరిజన సాగు భూములను గిరిజనేతర రియల్ ఎస్టేట్ వ్యాపారులకు ఆక్రమిం చుకుంటున్నా రెవెన్యూ అధికారులు, రాజకీయ నాయకులు కొమ్ము కాస్తున్నారని విమర్శించారు.నేటికీ కుల సర్టిఫికెట్లు, ఆధార్ కార్డుల కోసం కార్యాలయాల చుట్టూ ఆదివాసీలు తిరుగుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.జీడి మామిడి రైతులకు బ్యాంకు రుణాలు ఇవ్వకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారన్నారు.నాన్ షెడ్యూల్ గిరిజనులపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంభి స్తున్న విధానాలకు వ్యతిరేకంగా పోరాడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి నరసింహ మూర్తి, తొమ్మిది మండలాల నుంచి గిరిజన సంఘం ప్రతి నిధులు పలువురు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న వెంకన్న

తవ్విన కొండను చూపుతున్న అయ్యన్న

మట్టి, గ్రావెల్ తవ్వకాలపై అదుపు ఏదీ?

మాజీ మంత్రి అయ్యన్న

ప్రజాశక్తి-నర్సీపట్నంటౌన్:మండలంలో అక్రమంగా మట్టి, గ్రావెల్ తవ్వకాలు విపరీతంగా జరుగుతున్నాయని, ఎమ్మెల్యే అనుచరులు వీటికి పాల్పడుతున్నారని మాజీ మంత్రి, తెలుగుదేశం పార్టీ పోలిట్ బ్యూరో సభ్యులు చింతకాయల అయ్యన్న పాత్రుడు విమర్శించారు. బలిఘట్టం బ్రహ్మ లింగేశ్వర స్వామి దేవాలయ సమీపంలోని విశాఖ రుషికొండ మాదిరిగా తయారు చేశారని సెల్ఫీ ఫోటోతో విమర్శించారు. పవిత్ర ఆధ్యాత్మిక ప్రాంతమైన, ఆహ్లాదకరమైన వాతావరణంలో ఉండే బలిఘట్టం ప్రాంతంలో చిద్గదానంద ఆశ్రమ ప్రాంతంలో అక్రమ గ్రావెల్ తవ్వకాలు తవ్వి వైసిపి నాయకులు జేబులు నింపుకుంటున్నారని తెలిపారు. ఆఖరికి ప్రకృతిని కూడా వైసీపీ నాయకులు వదలలేదని విమర్శించారు. ఇప్పటికైనా మైనింగ్, పోలీసులు, రెవెన్యూ అధికారులు దృష్టి సారించి అక్రమార్కులను అరికట్టాలని ఆయన తెలిపారు.

దరఖాస్తుల స్వీకరణ

ప్రజాశక్తి-గొలుగొండ:గొలుగొండ ఐసిడిఎస్ పరిధిలోని ఖాళీగా ఉన్న అంగన్వాడీ పోస్టులకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నామని ఐసిడిఎస్ సిడిపిఒ శ్రీగౌరి ఒక ప్రకటనలో తెలిపారు. గొలుగొండ మండలం అప్పన్నపాలెంలో మినీ కార్యకర్త (ఎస్టీ), గొలుగొండ మండలం కొంగసింగి-1 సహాయకురాలు (బిసి-ఎ), నాతవరం మండలం బుచ్చింపేట సహాయకురాలు (ఎస్సీ) పోస్టులకు దరకాస్తులు ఆహ్వానిస్తున్నామన్నారు. అర్హత గల వారు ఈ నెల 12వ తేదీ సాయంత్రం 5 గంటల లోపు నేరుగా లేదా రిజిస్టర్ పోస్టు ద్వారా కార్యాలయంలో అందజేయాలన్నారు.

మాట్లాడుతున్న ప్రత్యేక అధికారి లక్ష్మీపతి

అభివృద్ధి పనులు పూర్తి చేయాలి

ప్రజాశక్తి -ఎస్.రాయవరం: రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి పనులలో జాప్యం లేకుండా త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను డిఆర్డిఎ స్పెషల్ ఆఫీసర్ లక్ష్మీపతి ఆదేశించారు. శనివారం ఎంపిడివో కార్యాలయంలో మండల అధికారులు, సచివాలయ సిబ్బందితో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మండలంలోని కొన్ని గ్రామాల్లో ఇంకా జగనన్న ఇళ్ళు పూర్తి కాలేదని ప్రభుత్వం అన్ని విధాలా సహకరిస్తున్నప్పటికీ పనులు ఎందుకు పూర్తి కాలేదని ఆయన పలువురు సచివాలయ సిబ్బందిని ప్రశ్నించారు. గుడివాడ, పెదఉప్పలం, కోనవానిపాలెం, లింగరాజుపాలెం గ్రామాల్లో జగనన్న ఇళ్ళు, నాడు నేడు పథకం ద్వారా మంజూరైన పాఠశాల మరమ్మత్తులు, నూతన పాఠశాల భవనాలను త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు. అనంతరం ఈ విద్యా సంవత్సరానికి సంబంధించి ప్రభుత్వం అందచేస్తున్న పుస్తకాలు, స్కూల్ బ్యాగులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడివో శ్రీరామ చంద్రమూర్తి, ఈవోపిఆర్డి సత్యన్నారాయణ, మండల విద్యాశాఖాధికారి మూర్తి, హౌసింగ్ ఎఇ ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

మానవ హక్కుల చట్టంలోని సెక్షన్ 30ని సవరించాలి

ప్రజాశక్తి - కలెక్టరేట్ : మానవ హక్కుల పరిరక్షణ చట్టంలోని సెక్షన్ 30ని సవరించాలని మానవ హక్కుల కౌన్సిల్ రాష్ట్ర కార్యుదర్శి మంత్రి శ్యాం ప్రసాద్ డిమాండ్ చేశారు. శనివారం అల్లూరి సీతారామరాజు విజ్ఞాన కేంద్రంలో మానవ హక్కుల కౌన్సిల్ ఆధ్వర్యంలో డిపెండర్స్, వాలంటీర్ల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సెక్షన్ 30 కారణంగా ప్రజలకు న్యాయం జరగదన్నారు. విద్యా, వైద్య విధానాలు సమూలంగా మార్పు చేసి పేదలకు ఉచితంగా వీటిని అందివ్వాలన్నారు. బాధితుల హక్కుల ఉల్లంఘనలు జరుగుతున్నాయని, వీరికి సత్వరం న్యాయం అందాలని అన్నారు. పార్లమెంటు, శాసనసభల్లో ఈ విషయంపై చర్చించాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర స్థాయిలోని మానవ హక్కుల కమిషన్ కర్నూలులో కంటితుడుపుగా ఉందని, బాధితులకు న్యాయం జరగడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ నెల 5న పర్యావరణ దినోత్సవ సందర్భంగా ఎస్.కోటలో తమ వెయ్యి మంది వాలంటీర్లతో మొక్కలు నాటే కార్యక్రమం ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. సమావేశంలో హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ కార్యవర్గ సభ్యుడు సూర్య శ్రీనివాస్, ఎస్వి.రమణ, ప్రసాద్, గుండు అప్పలరాజు, విఎస్ఎన్.మూర్తి పాల్గొన్నారు.

7న గంటందొర వర్ధంతికి ఏర్పాట్లు

ప్రజాశక్తి-గొలుగొండ

విప్లవజ్యోతి' అల్లూరి సీతారామరాజు పితూరీలో సేనాధిపతిగా పని చేసిన గాం గంటం దొర 99వ వర్ధంతి కృష్ణదేవిపేటలోని అల్లూరి స్మారక పార్కులో అల్లూరి, గంటం దొర సమాధుల వద్ద ఈనెల 7న నిర్వహిస్తున్నట్లు జాతీయ అల్లూరి సీతారామరాజు యువజన సంఘం కార్యనిర్వాహక కార్యదర్శి, గిరిజన నాయకురాలు శ్యామల వరలక్ష్మి శనివారం ఒక ప్రకటనలో తెలియజేశారు. ఇందుకు ఏర్పాట్లు చేస్తున్నామని, సంఘం జాతీయ వ్యవస్థాపక అధ్యక్షులు పడాల వీరభద్రరావు పాల్గొంటారన్నారు. ఈ సందర్భంగా మహిళలకు చీరలు, దుప్పట్లు పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాలకు చెందిన ప్రజలు, నాయకులు భాగస్వామ్యం కావాలని కోరారు.

బాటసారులకు మజ్జిగ పంపిణీ

ప్రజాశక్తి - కలెక్టరేట్ : సేవా కార్యక్రమాలు కూడా దేశ సేవలో భాగమేనని వాసవీ క్లబ్ ప్రతినిధి ఆదినారాయణమూర్తి (తాతాజీ) అన్నారు. తమ కుమార్తె శ్రావణి జన్మదిన వేడుక నేపథ్యంలో అల్లిపురం గాంధీ విగ్రహం వద్ద శనివారం మజ్జిగ పంపిణీ కార్యక్రమాన్ని వాసవి క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మన ఎదుగుదలలో కీలక పాత్ర పోషించిన సమాజానికి తిరిగి సేవ చేయాల్సిన బాధ్యతను ప్రతి ఒక్కరూ అలవరుచుకోవాలని సూచించారు. కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షులు డివిఎస్ఎన్ రాజు, రీజినల్ చైర్పర్సన్ వరిగాల పండు, పూర్వ అధ్యక్షులు సీమకుర్తి విఠల్ కుమార్, ఉపాధ్యక్షులు సలాది సుబ్రహ్మణ్యం, జాయింట్ సెక్రటరీ దాసు విజయకుమార్, వంకాయల రవి, దాసు కల్యాణి, పెంటపాటి బాపన్న గుప్తా పాల్గొన్నారు.

నేడు పర్సా సత్యనారాయణ శత జయంతి సభ

ప్రజాశక్తి - కలెక్టరేట్ : సిఐటియు ఉద్యమ నిర్మాతల్లో ఒకరు, ఆంధ్ర రాష్ట్ర మొట్టమొదటి అధ్యక్షులు పర్సా సత్యనారాయణ శత జయంతి ఉత్సవాల ప్రారంభ సభ ఆదివారం ఉదయం 10.30 గంటలకు డాబాగార్డెన్స్లోని అల్లూరి సీతారామరాజు విజ్ఞాన కేంద్రం నాలుగో అంతస్తులో జరుగుతుందని సిఐటియు విశాఖ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్కెఎస్వి.కుమార్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. సభలో సంఘం రాష్ట్ర, అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎవి.నాగేశ్వరరావు, సిహెచ్.నర్సింగరావు పాల్గొంటారని పేర్కొన్నారు.

ఉపాధి కూలీల తరలింపు అవాస్తవం

ప్రజాశక్తి-గొలుగొండ:ఎన్ఆర్ఈజీఎస్ కూలీలపై ఒత్తిడి తెచ్చి గడపగడపకి కార్యక్రమానికి తరలిస్తున్నామని మాజీ జెడ్పిటిసి చిటికెల తారక వేణుగోపాల్ చేసిన ఆరోపణలు అవాస్తవమని ఏఎల్పురం చింతల బుల్లిప్రసాద్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన కేడిపేటలో శనివారం విలేకర్లతో మాట్లాడుతూ, అభివృద్ధి చేశామని గొప్పలు చెప్పుకుంటున్న టీడీపీ నాయకులు గత ప్రభుత్వంలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ ఏర్పాటు చేస్తామని పంచాయతీ ఖాతాలో 60 లక్షలను నిలుపుదల చేసి పనులు చేయకుండా ప్రజలను మోసం చేశారని ఆయన ఆరోపించారు. ఆర్అండ్బి మంత్రిగా అయ్యన్నపాత్రుడు పని చేసినప్పటికీ ఆరిలోవ అటవీ ప్రాంతంలో రోడ్డు విస్తరణ చేపట్టలేకపోయారన్నారు. తమ ప్రభుత్వం రోడ్డు విస్తరణకు అన్ని అనుమతులను తీసుకు రావడమే కాకుండా 15 రోజుల్లో రోడ్డు నిర్మాణం చేపడతున్నామన్నారు. ప్రతిపక్షానికి చేతనైతే తాము చేస్తున్న అభివృద్ధికి సహకరించాలని, లేనిపోని విమర్శలు చేయవద్దని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో వైసిపి మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు పెదపూడి శివ, గ్రామ కమిటీ నాయకులు నాగేశ్వరరావు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న బుల్లి ప్రసాద్

ఆరోగ్యంపై అవగాహన

ప్రజాశక్తి-నర్సీపట్నంటౌన్:స్థానిక శాఖా గ్రంథాలయంలో నిర్వహిస్తున్న వేసవి విజ్ఞాన శిబిరంలో భాగంగా విశ్రాంత వ్యాయామ ఉపాధ్యాయుడు ప్రభాకరరావు ఆరోగ్యంపై అవగాహన కల్పించారు.ఆరోగ్యం గా ఉండాలంటే శారీరకశ్రమ ఎంతో అవసరమని తెలియపరిచారు. ప్రపంచ సైకిల్ దినోత్సవం సందర్భంగా సైకిల్ నడపడంతో కలిగే ఉపయోగాలను వివరించారు. పిల్లలతో దేశభక్తి గీతాలు పాడించారు. వేములపూడి డ్రాయింగ్ టీచర్ ఈశ్వరరావు అంకెలతో బొమ్మలు ఎలా వేయాలో వేసి చూపించారు. ఈ కార్యక్రమంలో గ్రంథాల యాధికారి దమయంతి, బాలబాలికులు పాల్గొన్నారు.

ఘాట్ రోడ్డులో నిలిచిన కంటైనర్

- ట్రాఫిక్కు తీవ్ర అంతరాయం

ప్రజాశక్తి -అనంతగిరి:అనంతగిరి ఘట్ రోడ్డు డమ్ముకు, బొర్రా జంక్షన్ మలుపు వద్ద భారీ కంటైనర్ నిలిచి పోవడంతో వాహనాలు గంటల తరబడి నిలిచి పోయాయి. శనివారం అరకు నుండి విశాఖకు వెలుతున్న క్రమంలో కంటైనర్ మలుపు తిరుగుతున్న వెనుక చక్రాలు గోతిలో దిగాయి. దీంతో మలుపు వద్ద అడ్డంగా కంటైనర్ నిలిచి పోయింది. దీంతో అరకు నుండి మైదాన ప్రాంతానికి వెళ్లే వాహనాలు నిలిచి పోయాయి. డమ్ముకు మీదుగా. కంభవలస.నుండి బొర్రా జంక్షన్ చేరుకుని ప్రయణికులు రాకపోకలు కొనసాగించారు.

నిలిచిన వాహనాలు